www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 329 | బుధవారం | 30 సెప్టెంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5

"సంతోషం అనేది డబ్బుతో కొనుగోలు చేయగలిగేది కాదు; అది ఇప్పటికే మీలోనే, సరిగ్గా ఇక్కడే మరియు ఇప్పుడే ఉంది." "నేర్చుకోవాల్సినవి మరియు మర్చిపోవాల్సినవి కొన్ని ఉంటాయి: నేర్చుకోవాల్సింది-మళ్లీ అదే తప్పు చేయకుండా ఉండటానికి; మర్చిపోవాల్సింది- అవి మిమ్మల్ని తీవ్ర మానసిక వేదనకు గురిచేయవచ్చు కాబట్టి."

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



# నాడు నోట్ల రద్దు నేడు ఓట్ల రద్దు

## సవరణను సత్వరమే నిలిపివేయాలి

## తొలగించిన ఓటర్లను పునరుద్ధ రించాలి



- సీఈసీ జ్ఞానేశ్, అమిత్ షా కూడా తప్పుకోవాలి..
- తొలగించిన 13 కోట్ల పేర్లను తిరిగి చేర్చాలి
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం
- నాడు నోట్ల రద్దు.. నేడు ఓట్ల రద్దు
- జెన్‌జీని ఓటుకు దూరం చేసేందుకే ఫామ్-6లో ఏకపక్షంగా మార్పులు: మల్లికార్జున ఖర్గే
- ఈవీఎం, ఓటరు జాబితా రెండూ ట్యాంపరింగే
- 2024 లోకసభ ఎన్నికలు ఫిక్స్ అయ్యాయి
- నిరసనలతో ఆగం... ప్రతిఘటనలే: రాహుల్
- రేవంత్, దామోదర్, రఘువీరారెడ్డి హాజరు



ఓట్ల చోరీకి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను తక్షణమే నిలిపివేయాలని కోరింది. ఈ ప్రక్రియలో తొలగించిన 13 కోట్ల 30 లక్షల మంది పేర్లను తిరిగి జాబితాల్లో చేర్చాలని తీర్మానించింది. మంగళవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశమైంది.

04



# సీఆర్ పాటిల్‌తో సీఎం సీరియస్ చర్చలు

## తుమ్మిడిహెట్టికి అనుమతులివ్వాలని కేంద్రమంత్రికి వినతి

- పీఆర్ఎల్ఐఎస్, సీతారామ ప్రాజెక్టులకు అనుమతివ్వండి
- పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయండి
- కృష్ణా జలాల వినియోగంపై టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలి
- మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించాం
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి వినతి
- మంత్రి సీఆర్ పాటిల్ తో సిఎం రేవంత్ రెడ్డి సమావేశం

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో వారు చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ం152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని

మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు మొదటిసారి

**నేడు సిరిసిల్లలో సీఎం భారీ బహిరంగ సభ**

# సింగరేణి కార్మికులకు పన్ను తిరిగివ్వాల్సిందే



03

- సంస్థ వాస్తవ లాభాల్లో కార్మికులకు 36 శాతానికి పైగా వాటా చెల్లించాలి: కేటీఆర్
- హామీ మేరకు పెర్స్‌పై ఆదాయపు పన్నును కార్మికులకు తిరిగి ఇవ్వాలి
- రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి
- వాటాల ఉపసంహరణ విరమించుకోవాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

సింగరేణి సంస్థను బలోపేతం చేయాలని, కార్మికుల హకులు, సంక్షేమాన్ని కాపాడాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# ఆంధ్ర దోస్తులకే అన్ని నజరానాలు

- నీ చేతగానితనాన్ని అధినేతపై రుద్దుతావా?
- క్విడ్‌ప్రోకోలతో పార్టీని పాతాళంలోకి నెట్టింది మీరే
- నేను నీలాగా విషనాగుల మాటలు విని మాట్లాడను.. కేటీఆర్‌పై కవిత ధ్వజం 3
- రూ.5 వేల కోట్ల విలువైన భూములు కొల్లగొడుతున్నారు.. ఆ రిజిస్ట్రేషన్లు రద్దుచేయాలి..
- లేదంటే ప్రభుత్వాన్ని కోర్టుకీడుస్తా: కవిత

# అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తనయులు

**హైదరాబాద్, సెప్టెంబరు 29 :** రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చిలో ఖాళీ కానున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అధికార కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి సామ

మిగతా 2 లో





# క్షేత్రస్థాయిలోనే నిగ్గుతేలుస్తాం

- మా భూములను సర్వేనెంబర్ 325లో కలిపారు
- సర్వేచేసి మా భూములు మాకు ఇప్పించండి
- మంత్రి పొంగులేటికి వెంకటాపూర్ గ్రామస్థుల వేడుకోలు
- క్షేత్రస్థాయి సర్వేతో వాస్తవాలు తేలుస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- భూ సమస్యపై సమగ్ర విచారణకు మంత్రి హామీ

3

# సీఆర్ పాటిల్ తో సీఎం సీరియస్ చర్చలు

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, విద్యుత్ వ్యయం తగ్గుతుందని వివరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామ సాగర్ బహుళార్ధక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని సీఎం తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కృష్ణా నదీ



యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాలను ఏర్పాటు త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు మొదటిసారి

**నేడు సిరిసిల్లలో సీఎం భారీ బహిరంగ సభ**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**రూ.345.78 కోట్ల పనులకు సిఎం శ్రీకారం**

**బహిరంగ సభపై సర్వత్రా నెలకొన్న ఆసక్తి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సిరిసిల్ల ఇప్పుడు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నేడు సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి సిరిసిల్లకు రావడం ఒకవైపు అయితే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించనుండటం మరోవైపు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో విద్య, ఆలయ అభివృద్ధి, పరిపాలనా మౌలిక వసతులు, మహిళా సాధికారత, నేతన్నల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు ఉన్నాయి. సిరిసిల్లకు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా సుమారు రూ.345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. వేములవాడలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. పెద్దూరులో సుమారు 18 ఎకరాల్లో నిర్మించనున్న ఈ విద్యా సముదాయంలో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు వసతి, తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్, క్రీడా సదు-పాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, ల్యాబ్‌లు, డైనింగ్ హాళ్లు, క్రీడా సదుపాయాలు, ఐటీ మౌలిక వసతులు కల్పించనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కూడా సీఎం రేవంత్ పర్యటనలో కీలకంగా ఉండనున్నాయి. ఆలయ విస్తరణ, మండపాలు, గోపురాలు, ప్రాకారాలు, సైట్ డెవలప్‌మెంట్, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్ పనులు, షాపింగ్ కాంప్లెక్స్, రోడ్ల నిర్మాణం వంటి పనులకు సంబంధించిన 26 పనులకు రూ.99.40 కోట్ల అదనపు నిధులను ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసింది. దీంతో ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు మంజూరైన మొత్తం నిధులు రూ.249.40 కోట్లకు చేరాయి. జిల్లాలో పరిపాలనా మౌలిక వసతుల విస్తరణలో భాగంగా కొత్త ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికీ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడలో ఆర్డీవో కార్యాలయాలు, పలు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణాలు ఇందులో ఉన్నాయి. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు, అనుబంధ యూనిట్ల నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టనున్నారు. ఇక.. సిరిసిల్ల అంటేనే చేనేత, పవర్‌లూమ్ పరిశ్రమ. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో నేతన్నల అంశానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. చేనేత, పవర్‌లూమ్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదు-పాయాలు కల్పించే ఉద్దేశంతో 'నేతన్న బజార్' ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ముఖ్యంగా సిరిసిల్లలో పవర్‌లూమ్‌లపై ఉత్పత్తి అయ్యే పెట్టీకోట్, పాలియెస్టర్ వస్త్రాలకు మార్కెట్ కల్పించడమే దీని ఉద్దేశంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ ప్రాజెక్టుకు తుది మంజూరు, వ్యయం ఇంకా ఖరారు కాలేదని అందుబాటులో ఉన్న వివరాలు సూచిస్తున్నాయి. ఇదే సమయంలో నేతన్నలకు బకాయిలు, వస్త్ర ఆర్డర్లు, బతుకమ్మ చీరల పథకం వంటి అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నేతన్నలకు గత ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్ల బకాయిలు మిగిలాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లకు వస్త్ర ఆర్డర్లు ఇచ్చిందని ఆయన చెబుతున్నారు. రేవంత్ పర్యటనకు ముందు కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాయడంతో సిరిసిల్ల పర్యటనకు రాజకీయ కోణం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని.. అందులో 2,400 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్లు, ఎంత విస్తీర్ణం, ఎవరి పేర్లపై భూములు ఉన్నాయో ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఆ ఆరోపణల్లో వాస్తవం ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని.. నిరూపించలేకపోతే సిరిసిల్ల ప్రజలకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నేతన్నల బకాయిలు, రైతు భరోసా, రుణమాఫీ, బతుకమ్మ చీరల పథకం, సిరిసిల్ల అభివృద్ధి వంటి అంశాలపై కూడా రేవంత్ సమాధానం చెప్పాలని కోరారు. సిరిసిల్లలో సీఎం పర్యటనను కాంగ్రెస్ వర్గాలు అభివృద్ధి కార్యక్రమంగా వివరిస్తున్నప్పటికీ.. రాజకీయంగా మాత్రం ఈ పర్యటనపై ఆసక్తి నెలకొంది. కారణం.. ఇది కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడమే. ఇక ఇటీవల ఈనెల 5వ తేదీన నకిరేకల్ సభలో ప్రసంగించిన రేవంత్‌రెడ్డి.. సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో తాను త్వరలోనే పర్యటిస్తానని ప్రకటించారు. సిరిసిల్ల తర్వాత సిద్ధిపేటకు వెళ్లనున్నట్లు ఆయన అప్పట్లో చెప్పారు. సిరిసిల్ల కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కాగా.. సిద్ధిపేట హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం.. అటు గజ్వేల్ ఎమ్మెల్యేగా మాజీ సీఎం కేసీఆర్ ఉన్నారు. సిరిసిల్లలో రేవంత్ భారీ సభ నిర్వహించనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. భారీ జనసమీకరణకు పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. రోడ్‌షో, బహిరంగ సభ, మంత్రులు, స్థానిక నాయకుల పాల్గొనడం వంటి అంశాలతో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యల్లో మాత్రం రాజకీయ టోన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్‌లపై కాంగ్రెస్ వరుసగా దృష్టి పెడుతోందని అన్నారు. మరో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. సీఎం సిరిసిల్ల పర్యటనతో కేటీఆర్ గత పాలనకు సంబంధించిన అంశాలు చర్చకు వస్తాయని వ్యాఖ్యానించారు.

# క్షేత్రస్థాయిలోనే నిగ్గుతేలుస్తాం

**మా భూములను సర్వేనెంబర్ 325లో కలిపారు**

**సర్వేచేసి మా భూములు మాకు ఇప్పించండి**

**మంత్రి పొంగులేటికి గ్రామస్థుల వేడుకోలు**

**క్షేత్రస్థాయి సర్వేతో వాస్తవాలు తేలుస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**భూ సమస్యపై సమగ్ర విచారణకు మంత్రి హామీ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సిద్దిపేట జిల్లా గజ్వేలు నియోజకవర్గంలోని మార్కూక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామ రైతులకు న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ధరణి పోర్టల్‌లో రికార్డుల మార్పులతో తమ తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కోల్పోయామని రైతులు మంత్రికి విన్నవించిన నేపథ్యంలో, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి అర్హులైన వారికి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల సత్యనారాయణ, శేరి పోషయ్య, శేరి శ్రీకాంత్, పుట్ట విఠల్, పుట్ట దయానంద్, బచ్చలి జహంగీర్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. శివారు వెంకటాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 38, 41, 47, 85, 88, 100లోని దాదాపు 134 ఎకరాల వ్యవసాయ భూముల్లో తమ తాత



ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రికార్డులను తారుమారు చేయడం ద్వారా తమ భూములపై హక్కులు లేకుండా చేశారని, తమ పొలాలు తమకు కాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి అమలుకు ముందు తమ వద్ద ఉన్న పాస్‌బుక్కులు, గ్రామ నక్షా పతాలను కూడా రైతులు మంత్రికి చూపించారు. ఆనాటి ప్రభుత్వంలో అధికారులు కొత్త పాస్‌బుక్కులు ఇస్తామని చెప్పి తమ వద్ద ఉన్న పాత పాస్‌బుక్కులను తీసుకున్నారని, అయితే కొత్త పాస్‌బుక్కులు ఇవ్వకుండా తమను మోసం చేశారని వారు మంత్రికి వివరించారు. ఆనాటి ప్రభుత్వ హయాంలో ఓవర్ మ్యాపింగ్ పేరుతో శివారు వెంకటాపూర్ గ్రామ వ్యవసాయ భూములను ఎర్రవెల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో కలిపి నక్షా రూపొందించారని, దీనివల్ల తమకు తీవ్ర అన్యాయం జరిగిందని రైతులు ఆరోపించారు. ప్రస్తుతం ఎర్రవెల్లిలోని సర్వే నంబర్ 325లో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే తరహాలోనే శివారు వెంకటాపూర్ గ్రామంలోనూ సమగ్ర సర్వే నిర్వహించి, గ్రామ సరిహద్దులను స్పష్టంగా గుర్తించి, రికార్డులు--పాత పాస్‌బుక్కులు--గ్రామ నక్షా--క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి ఎవరికి చెందిన భూమి వారికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన శివారు వెంకటాపూర్ గ్రామ రైతులకు ఇప్పటివరకు ఎలాంటి పరిహారం అందలేదని మంత్రికి వివరించారు. అదేవిధంగా దేవాసుకుంట, ముత్తిలింగం కుంటలను కూడా పాండురంగా రిజర్వాయర్‌లో విలీనం చేశారని తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణం, భూముల మ్యాపింగ్, రికార్డుల మార్పుల కారణంగా తమ గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను విన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలను నిర్ధారిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. ఎవరి భూమి వారికి దక్కేలా చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్, సర్వే ఉ ల్యాండ్ సెటిల్‌మెంట్స్ కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ దిగుమతి సుంకం తగ్గించాల్సిందే

**36%తో దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ**

**రాష్ట్ర అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి**

**రైతులకు రియల్‌టైమ్‌లో నేల ఆరోగ్య సమాచారం**

**శాటిలైట్ ఆధారిత సాయిల్ హెల్త్ టెక్నాలజీ రావాలి**

**క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించాలి**

**గతంలో ఉన్న 44 శాతానికి పునరుద్ధరించాలి**

**రబీ సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**పామాయిల్ ధరలపై ప్రత్యేక కమిటీ వేస్తాం**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ**

**శివరాజ్ సింగ్ చౌహాన్ తో మంత్రి తుమ్మల భేటీ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 :** పంటల వైవిధ్యీకరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో ఈ ఖరీఫ్‌లో పప్పుధాన్యాల సాగు గత ఖరీఫ్‌తో పోలిస్తే 36 శాతం పెరిగి, దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జాతీయ రబీ సదస్సులో తెలంగాణ వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ప్రగతిని వివరించడంతో పాటు, రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో ప్రభావం, వర్షపాతంలో మార్పులు, దీర్ఘకాలిక పొడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే పప్పుధాన్యాల సాగు గణనీయంగా పెరిగి, గత ఏడాదితో పోలిస్తే 36 శాతం వృద్ధితో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. తెలంగాణలో కూరగాయల సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 8,800 ఎకరాల లక్ష్యాన్ని లక్ష ఎకరాలకు పెంచేందుకు కేంద్రం అనుమతితో పాటు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పెరుగుతున్న కూరగాయల డిమాండ్‌ను తీర్చడంతో పాటు పంటల వైవిధ్యీకరణకు ఇది దోహదపడుతుందని తెలిపారు.

ఎల్‌నినో పరిస్థితులు, మారుతున్న వర్షపాత సరళి, దీర్ఘకాలిక పొడి పరిస్థితుల కారణంగా తెలంగాణలోని అనేక మండలాలు లోటు, తీవ్ర లోటు వర్షపాతాన్ని ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు. ఆయా మండలాలకు సూక్ష్మ సాగునీరు, రక్షిత సాగునీరు, నీటి సంరక్షణ నిర్మాణాల కోసం ప్రత్యేక కేంద్ర సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనే ప్రత్యేక చర్యగా మొక్కజొన్న, జొన్నను ధరల మద్దతు పథకం (గ్రూపా) పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నీటి ఒత్తిడిని తట్టుకునే జొన్న కరువు ప్రభావిత ప్రాంతాలకు అనుకూలమైన పంట కావడంతో కనీసం జొన్ననైనా పీఎస్ఎస్‌లో చేర్చాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ తెలంగాణలో అదనంగా దాదాపు 1.10 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు విస్తరించిందని, సుమారు 72 వేల మంది కొత్త రైతులు ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చారని మంత్రి తెలిపారు. ఆయిల్‌పామ్ దీర్ఘకాలిక పంట కావడంతో రైతులు సులభంగా మరో పంటకు మారే అవకాశం ఉండదని, అందువల్ల రైతులకు స్థిరమైన, గిట్టుబాటు ధరలు కల్పించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని గతంలో ఉన్న 44 శాతానికి పునరుద్ధరించాలని మంత్రి శ్రీ తుమ్మల కేంద్రాన్ని కోరారు. దేశీయంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్న సమయంలో దిగుమతి విధానాలు కూడా దేశీయ రైతులకు అనుకూలంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, ఆయిల్‌పామ్ ధరలపై ప్రత్యేక కమిటీని నియమించి రైతుల సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి శ్రీ తుమ్మల తెలిపారు. సాంప్రదాయ మట్టి పరీక్షల ద్వారా ప్రతి రైతుకు సకాలంలో నేల ఆరోగ్య సమాచారం అందించడం సాధ్యం కావడం లేదని మంత్రి తెలిపారు. రైతులకు రియల్‌టైమ్‌లో నేల ఆరోగ్య వివరాలను అందించేందుకు శాటిలైట్ ఆధారిత సాయిల్ హెల్త్ టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వ్యవసాయ విద్య, పరిశోధన ద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వేగంగా రైతులకు చేరేందుకు వ్యవసాయ విస్తరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణకు అదనంగా 16 కృషి విజ్ఞాన కేంద్రాలను ఐసీఏఆర్ ద్వారా మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు. కొడంగల్‌లో అగ్రి బిజినెస్ పార్క్, సెమీ-అరిడ్ హార్టికల్చర్ క్రాప్స్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని మంత్రి కోరారు. తెలంగాణలోని ప్రత్యేక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సెమీ-అరిడ్ హార్టికల్చర్‌కు ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తెలంగాణలో విత్తన రంగానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రైతు ప్రయోజనాలను కాపాడేలా కొత్త సీడ్ బిల్లును త్వరగా తీసుకురావాలని మంత్రి కోరారు. పంట నష్టాల సందర్భంలో రైతులకు పరిహారం అందించే తగిన నిబంధనలతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చర్యలు తీసుకునేలా బిల్లులో నిబంధనలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిని పెంచే జాతీయ కార్యక్రమాల నేపథ్యంలో రైతు ప్రయోజనాలకు అనుగుణమైన విత్తన చట్టం అవసరమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఈ కీలక ప్రతిపాదనలు రాష్ట్రంలో వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయాన్ని బలోపేతం చేయడంతో పాటు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ విస్తరణ సేవలు, రైతుల ఆదాయ భద్రతను మరింత బలోపేతం చేస్తాయని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అవసరమైన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజకీయాల కోసం దేవుళ్లను విడతీస్తావా..

**సిఎం రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ ఆగ్రహం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఉత్తర, దక్షిణ భారత రాజకీయ సంస్కృతిని ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము శివ భక్తులమని, ఉత్తరాదిలో రాముడి భక్తులు ఎక్కువగా ఉంటారని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా, శివుడు పేదల దేవుడైతే, రాముడు సంపన్నుల దేవుడని చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. భారతీయ జనతా పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాముడిని ఉపయోగించుకుంటోందని, జై శ్రీరామ్ అంటూ లబ్ధిపొందుతూ రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయాల కోసం దేవుళ్లను, ప్రాంతాలను వర్గాలుగా విడదీయడం సరికాదని హితవు పలికారు. తెలంగాణలోనే రాముడు, శివుడు ఇద్దరికీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తుచేశారు. వేములవాడను దక్షిణ కాశీగా, అదే విధంగా భద్రాచలాన్ని దక్షిణ అయోధ్యగా భక్తులు ఆరాధించడం నిజం కాదా అని ప్రశ్నించారు. లాంటి ప్రాంతానికి ముఖ్యమంత్రిగా ఉండి రాముడు, శివుడిని ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలకు పరిమితం చేస్తూ ప్రజలను, ప్రాంతాలను ఎలా విడదీస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు.

# సింగరేణి కార్మికులకు పన్ను తిరిగివ్వాల్సిందే

**సంస్థ వాస్తవ లాభాల్లో కార్మికులకు 36 శాతానికి పైగా వాటా చెల్లించాలి: కేటీఆర్**

**హామీ మేరకు పెర్క్స్‌పై ఆదాయపు పన్నును కార్మికులకు తిరిగి ఇవ్వాలి**

**రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి**

**వాటాల ఉపసంహరణ విరమించుకోవాలి**

**సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సింగరేణి సంస్థను బలోపేతం చేయాలని, కార్మికుల హకులు, సంక్షేమాన్ని కాపాడాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ మంగళవారం బహిరంగ లేఖ రాశారు. సింగరేణి కార్మికులకు ఈ ఏడాది చెల్లించబోయే బోనస్‌ను వాస్తవ నికర లాభాల ఆధారంగా నిర్ణయించాలని, కార్మికుల లాభాల వాటాను 36 శాతానికి పైగా పెంచాలని కోరారు. సింగరేణిలో వాటాల ఉపసంహరణ, ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని పేర్కొన్నారు.

### బోనస్‌లో కోత ఎందుకు?

సింగరేణి కార్మికులు తమ శ్రమతో సంస్థకు రూ.వేల కోట్ల లాభాలు తీసుకొస్తున్నా వారికి న్యాయంగా దకాల్సిన లాభాల వాటా అందడం లేదని కేటీఆర్ విమర్శించారు. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నికర లాభం రూ.4,701 కోట్లు కాగా, అందులో 33 శాతం వాటా రూ.1,551 కోట్లు అయితే కార్మికులకు రూ.796 కోట్లే చెల్లించారని పేరొన్నారు. 2024- 25లో రూ.6,394 కోట్ల లాభాలు వచ్చినా రూ.819 కోట్ల వాటానే చెల్లించారని తెలిపారు. లాభాల లెకింపులో ప్రాజెక్టుల విస్తరణ తదితర కారణాలతో మొత్తాలను పకనపెట్టి, మిగిలిన మొత్తాన్ని ఆధారంగా చేసుకుని బోనస్ చెల్లించే విధానాన్ని కార్మికులు అంగీకరించబోరని స్పష్టంచేశారు.

### రూ.2,342 కోట్ల బకాయిలు చెల్లించాలి

2023 నుంచి 2025 వరకు సింగరేణి లాభాల బోనస్‌కు సంబంధించి కార్మికులకు రూ.2,342 కోట్ల బకాయిలు ఉన్నాయని కేటీఆర్ పేరొన్నారు. కార్మికుల కష్టార్జితానికి సంబంధించిన ఈ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంతో పోలిస్తే బోనస్ విషయంలో కార్మికులకు న్యాయం జరుగడం లేదని విమర్శించారు. సింగరేణి కార్మికుల పెర్క్స్‌పై ఆదాయపు పన్ను సమస్యను కూడా ప్రస్తావించారు. 2010-11, 2011-12 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పెర్క్స్ ఆదాయపు పన్నును అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించలేదని గుర్తుచేశారు. 2023 ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికుల పెర్క్స్‌పై ఆదాయపు పన్నును కంపెనీ భరించేలా చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లవుతున్నా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు పెర్క్స్‌పై ఆదాయపు పన్నును కార్మికులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.

### సింగరేణికి రూ.60 వేల కోట్ల బకాయిలా?

సింగరేణి సంస్థకు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నదని కేటీఆర్ తెలిపారు. ఈ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదురొంటున్నదని వాపోయారు. జీతాల చెల్లింపుల కోసం కూడా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకునే పరిస్థితి వస్తే సంస్థ భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్మికుల రక్షణ పరికరాలు, యంత్రాలు, విడిభాగాలు, వైద్య సేవలు, రోజువారీ కార్యకలాపాలకు నిధుల కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నదని తెలిపారు. సింగరేణికి బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### 'మారు పేర్ల' సమస్య పరిష్కరించాలి

సింగరేణిలో 'మారు పేర్ల' సమస్య పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. మారు పేర్ల బాధితులకు అవకాశం కల్పించాలని, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం కార్మిక వ్యతిరేక సర్క్యులర్లు జారీ చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. డిస్మిస్ అయిన కార్మికులకు అవకాశం కల్పిస్తామని కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ అమలు కాకపోగా వందలాది మంది కార్మికులను యాజమాన్యం డిస్మిస్ చేస్తున్నదని మండిపడ్డారు. డిస్మిస్ కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించి వారికి మరో అవకాశం కల్పించాలని కోరారు.

### నెలకోసారి మెడికల్ బోర్డులు

సింగరేణిలో కారుణ్య నియామకాల ప్రక్రియపైనా కేటీఆర్ నిలదీశారు. మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మెడికల్ బోర్డు కోసం 2,500 మందికిపైగా కార్మికులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రతినెలా మెడికల్ బోర్డులు నిర్వహించి అన్‌ఫిట్ కార్మికుల కుటుంబసభ్యులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో నెలకు సగటున రెండుసార్లు మెడికల్ బోర్డులు నిర్వహించామని, దాదాపు 16 వేల మందికిపైగా వారసత్వ ఉద్యోగాలు కల్పించామని గుర్తుచేశారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ మేరకు ప్రతి కార్మికుడికీ 250 గజాల స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణం అందించేలా సొంతింటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### సింగరేణి ప్రజల ఆస్తి

సింగరేణి సంస్థలో తన వాటాలను విక్రయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్న సమాచారం తన దృష్టికి వచ్చిందని కేటీఆర్ పేరొన్నారు. సంస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో వాటాలను విక్రయించాలనే ఆలోచన ఎందుకని ప్రశ్నించారు. సింగరేణి కేవలం ఒక సంస్థ కాదని, తెలంగాణ ప్రజల ఆస్తి అని స్పష్టంచేశారు. వేలాది మంది కార్మికులకు జీవనాధారమైన సంస్థను బలహీనపరిచే ఏ చర్యనైనా బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తేల్చిచెప్పారు. సింగరేణి వాటాల విక్రయ ఆలోచనను విరమించుకొని సంస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్మికులకు బోనస్‌ను గణనీయంగా పెంచిన ఘనత కేసీఆర్‌కే దకుతుందని పేరొన్నారు. బీఆర్ఎస్ పాలనలో కార్మికులకు పెద్ద ఎత్తున బోనస్ చెల్లించామని తెలిపారు. ఈ ఏడాది బోనస్‌ను వాస్తవ నికర లాభాల ఆధారంగా నిర్ణయించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నీ చేతగానితనాన్ని అధినేతపై రుద్దుతావా?

**ఆంధ్రా దోస్తులకు నజరానాలు..**

**క్విడ్‌ప్రోకోలతో పార్టీని పాతాళంలోకి నెట్టింది మీరే**

**నేను నీలాగా విషనాగుల మాటలు విని మాట్లాడను**

**కేటీఆర్‌పై కవిత ధ్వజం**

**కొంగరఖుర్దు(ఏ)లో కాంగ్రెస్, బీఆర్ఎస్ భూ మాఫియా!**

**రూ.5 వేల కోట్ల విలువైన భూములు కొల్లగొడుతున్నారు**

**ఆ రిజిస్ట్రేషన్లు రద్దుచేయాలి..**

**లేదంటే ప్రభుత్వాన్ని కోర్టుకీడుస్తా: కవిత**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** "మీ ఫామ్‌హస్‌లు, అక్రమంగా ఇచ్చిన పర్మిషన్లు, ఆంధ్రా దోస్తులకు ఇచ్చిన నజరానాలు, క్విడ్ ప్రో కో దందాలతో మీ పార్టీని పాతాళంలోకి నెట్టింది మీరు కాదా?" ..అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత ధ్వజమెత్తారు. "మన ప్రభుత్వంల కేసీఆర్ ఒక నిర్ణయం తీసుకున్నరు. మంత్రి ఎవరున్నా నియోజకవర్గం లో ఎమ్మెల్యేలదే నడ్వాలె అన్నరు. 'నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యేనే ముఖ్యమంత్రి. అక్కడ వేరేవాళ్లు వేలు పెట్టొద్ద'ని చెప్పిన్రు. ఇదే మనం చేసిన తప్పు" అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను బీఆర్ఎస్‌లో ఒక నాయకుడిని విమర్శిస్తే కొన్ని గంటల్లోనే తనను పార్టీనుంచి సస్పెండ్ చేశారని.. ఇప్పుడు అదే నాయకుడితో అంటకాగుతూ పార్టీ అధినేత తీరుతోనే నష్టపోయామంటూ బహిరంగ వ్యాఖ్యలు చేయడం పార్టీకి వ్యతిరేకం కాదా? అని కేటీఆర్‌ను ఆమె నిలదీశారు. "పెద్దమనిషినే తప్పుబడుతున్నావ్. బీఆర్ఎసకు గోతిని తవ్వుతున్నావ్" అని దుయ్యబట్టారు. తాను విషనాగుల చెరలో లేనని, ఎవరో చెప్పేమాటలు విని ఏదిపడితే అది మాట్లాడబోనని... ఏ విషయమైనా నిర్దిష్టమైన ఆధారాలతోనే మాట్లాడుతానని.. తనతో పెట్టుకోవద్దని మంగళవారం ఎక్స్ వేదికగా కవిత కేటీఆర్‌ను హెచ్చరించారు. "కూర్చున్న కొమ్మనే నరుక్కున్నట్లు.. పార్టీలో మీ వైఫల్యాన్ని, మీ చేతగానితనాన్ని బీఆర్ఎస్ అధినేతపై మోపుతున్నావు అంటే.. ప్రత్యక్ష రాజకీయాల్లో మీ స్థానమేంటో అర్థమవుతోందా?" అని కవిత ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఒక రైతు ఫోన్ మాట్లాడు తుంటే "నీ పెండ్లామా!? అంత అర్జెంటా!?" అని అహం కారంతో అతని భార్యను అవమానించారని.." గతంలో సాయం కోసం వెళ్లిన మహిళను "నా కోసం కన్నావా" అని ఆమె మాతృత్వాన్ని అవమానించారని కవిత గుర్తుచేశారు.

### భూముల్ని కొల్లగొడుతున్నరు..

రంగారెడ్డి జిల్లా కొంగరఖుర్దు (ఏ) గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి రూ.5 వేల కోట్ల విలువైన 580 ఎకరాల వక్ఫ్ భూమిని కొల్లగొడుతున్నారని కవిత ఆరోపించారు. మంగళవారం టీఆర్ఎస్ కార్యాలయంలో కొంగరఖుర్దు (ఏ) గ్రామానికి చెందిన భూబాధితులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. ఆ 580 ఎకరాల్లో ఇప్పటికే 150 ఎకరాలు భూ మాఫియా చెరలోకి వెళ్లిపోయిందని.. నిషేధిత జాబితాలో ఉన్న వక్ఫ్ భూములు ఎలా రిజిస్ట్రేషన్ అయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. వెంటనే ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్బన్ క్రెస్ట్, సిటీ గ్రాండ్ ఎన్ క్యూ వెంచర్స్ అనే సంస్థలు అక్కడ భారీ వెంచర్లు వేశాయని తెలిపిన ఆమె.. నిషేధిత జాబితాలో ఉన్న ఆ భూముల్లో లే ఔట్ పర్మిషన్ ఎలా ఇచ్చారని హెచ్ఎండీఏ కమిషనర్‌ను ప్రశ్నించారు. వెంటనే ఆ ప్రాజెక్టులను నిలిపివేయాలన్నారు. 2022 నుంచి ఆ భూముల్లో కబ్జాలు మొదలయ్యాయని.. ఒక రైతు 58ఎకరాల్లో పంటలు సాగుచ్చేస్త మూడు జేసీబీలతో పంటను ధ్వంసంచేసి లే ఔట్ వేశారని కవిత తెలిపారు. భూ మాఫియా ఆగడాలపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినా కనీసం కేసులు కూడా నమోదు చేయడంలేదని, ఆ గ్రామంతో సంబంధంలేని వారి పేర్లతో ఓఆర్సీలు సృష్టించి వాటితో కోర్టుల్లో కేసులు వేసి అనుకూలంగా జడ్జిమెంట్‌లు తెచ్చుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఈ భూ కబ్జాలపై 'నమస్తే తెలంగాణ'లో ఒకరోజు, 'సాక్షి' పత్రికలో ఒకరోజు కథనాలు ప్రచురితమయ్యాయని.. ఆ తర్వాత ఒక్కముక్క వార్తకూడా ఆ పత్రికల్లో రాలేదని, దాని వెనుక బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు ఉన్నారని కవిత మండిపడ్డారు. సాక్షిలో భూమాఫియాకు వ్యతిరేకంగా ఆర్టికల్ వచ్చిన మర్నాడే రైతులకు వ్యతిరేకంగా కథనం రాశారని ఆమె పేర్కొన్నారు. తనకు ఈ మధ్యనే ఒక విషయం తెలిసిందని.. అదేంటంటే.. రామన్న - జగనన్న దోస్తులు అయ్యారని, అందుకే సాక్షిలో రైతులకు వ్యతిరేకంగా కథనాలు రాశారని అన్నారు. ముందురోజు భూమాఫియాకు వ్యతిరేకంగా కథనం వస్తే.. తెల్లారే దాన్ని రైతులకు వ్యతిరేక కథనంగా మార్చడం వెనుక ఏ శక్తులు ఉన్నాయని ప్రశ్నించిన ఆమె.. బీఆర్ఎస్ దీనికి సమాధానం చెప్పి తీరాలన్నారు. ఈ రోజు కూడా కొంగరకుర్దు భూముల్లో నిషేధిత జాబితాలో ఉన్నట్టు ప్రభుత్వ రికార్డులే స్పష్టం చేస్తున్నాయన్నారు. రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్న అర్బన్ క్రెస్ట్, సిటీ గ్రాండ్ఎన్ క్యూ వెంచర్స్‌పై చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఆ రెండు సంస్థలు ఇకపై ఒక్కగజం మేర వెంచర్‌ను విస్తరించినా.. ఒప్పుకోబోమని, ఆ భూమి రిజిస్ట్రేషన్లను రద్దు చేయకుంటే రంగారెడ్డి కలెక్టర్, ప్రభుత్వాన్ని కోర్టుకు లాగుతానని హెచ్చరించారు.

# అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తా

**నోరు అదుపులో పెట్టుకోకపోతే ఊరుకోబోం**

**కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు పక్కనపెట్టాలి**

**ప్రత్యర్థులకు కొండా సురేఖ హెచ్చరికలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో దేహశుద్ధి చేయిస్తానని ఘాటుగా హెచ్చరించారు. కొంతమంది నేతల తీరుపై కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇష్టానుసారం మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తాం. ఒక్కో మహిళ నలుగురిని కొడుతుంది, జాగ్రత్త. ప్రతిపక్ష నేతలు గాలిలో కత్తులు తిప్పుతున్నారు" అంటూ ఆమె ధ్వజమెత్తారు. కొందరు నేతలు తమ హద్దులు మీ-రుతున్నారని, అలాంటి వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో పార్టీ అంతర్గత పరిణామాలపైనా ఆమె స్పందించారు. కాంగ్రెస్ నేతలంతా విభేదాలను పక్కన పెట్టి, పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా ఐక్యంగా ఉంటేనే పార్టీ ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఆమె సూచించారు.



# ప్రతిఒక్కరి సంక్షేమంగా అభివృద్ధి లక్ష్యం కావాలి

**అభివృద్ధి లక్ష్యం ప్రతి ఒక్కరి సంక్షేమం కావాలి**

**ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేలా ఉండాలి**

**సంపద, అవకాశాల పంపిణీలో అంతరాలుతగ్గించాలి**

**సమాజంలో చివరి వ్యక్తి కూడా సంతోషంగా ఉండాలి**

**యావత్మాల్ సమావేశంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్**

**ముంబై:** దేశ అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల మధ్య ఆర్థిక, సామాజిక అసమానతలు పెరగకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి విధానాలు రూపొందించాలని ఆయన సూచించారు. చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ప్రయోజనాలు చేరినప్పుడే సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు. మహారాష్ట్రలోని యవత్మా ల్లో లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగవత్ ప్రసంగిం చారు. అభివృద్ధి కేవలం ఆర్థిక వృద్ధికి పరిమితం కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని భగవత్ పేర్కొన్నారు. సంపద. అవకాశాల పంపిణీలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేయాలని అన్నారు. దేశం సంతోషంగా ఉండాలంటే సమాజంలోని చివరి వ్యక్తి కూడా అత్యంత సంతోషంగా ఉండాలని, దీనినే అంత్యోదయ అంటారని ఆయన చెప్పారు. అందరూ ఒకే స్థాయి అభివృద్ధిని సాధించలేకపోవచ్చు కానీ, ఆ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇంత పెద్ద సమాజంలో అందరూ ఒకే అభివృద్ధి స్థాయిలో ఉండలేరని కొందరు అనవచ్చు. అది సహజమేనని ఆయన అన్నారు. అయితే, అభివృద్ధిలో అత్యల్ప, అత్యున్నతస్థాయి ల మధ్య అంతరం సాధ్యమైనంత తక్కువగా ఉండాలని ఆయన సూచించారు. సమాన అవకాశాలు, సామాజిక బాధ్యత పెంపొందించా ల్సిన అవసరం ఉండని ఆయన వివరించారు. దేశ పురోగతిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

### అట్టగుడుగు వ్యక్తిని దృష్టిలో పెట్టుకోవాలి..

నిర్ణయాలు తీసుకునేటప్పుడు సమాజంలో అత్యంత అట్టడుగున ఉన్న వ్యక్తిని దృష్టిలో ఉంచుకోవాలన్న మహాత్మా గాంధీ సూత్రాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఆహారం, దుస్తులు, నివాసం వంటి కనీస అవసరాలు తీరడంతో పాటు విద్య, వైద్య పదుపాయాలు అందేలా అభివృద్ధి ఉండాలని భగవత్ అన్నారు. అయితే, ప్రకృతిని దెబ్బతీసేలా అభివృద్ధి ఉండకూడదని ఆయన హెచ్చరించా. రు. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న కరవు పరిస్థితుల నేపథ్యంలో, మిశ్రమ, సేంద్రీయ వ్యవసాయా న్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# అమెరికాలో అయోవాలో ఉక్కు కర్మాగారం

**అయోవాలో రూ.1.4 లక్షల కోట్ల ఉక్కు కర్మాగారం**

**స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

**న్యూఢిల్లీ :** భారతదేశానికి చెందిన ప్రముఖ కంపెనీ ఎస్సార్ గ్రూప్ అమెరికాలో భారీ పెట్టుబడికి సిద్ధమైంది. అమెరికాలో ఏకంగా 18 బిలియన్ డాలర్లుపెట్టుబడి పెట్టాలని ప్రణాళిక వేసింది. ఇందులో భాగంగా అయోవా రాష్ట్రంలో 15 బిలియన్ డాలర్ల ( సుమారు రూ.1.4 లక్షల కోట్లు) భారీ వ్యయంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో రూయా కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్న ఎస్సార్ అమెరికన్ అనుబంధ సంస్థ 'మెసాబి మెటాలిక్స్' అయోవాలో నిర్మించే ఈ ప్లాంట్, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారంగా నిలవనుందని ట్రంప్ అన్నారు. 2030 నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్లాంట్, పూ-ర్తయిన తర్వాత ప్రతి ఏటా 10 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయనుంది. ఈ కర్మాగారానికి అవసరమైన ఇనుప ఖనిజాన్ని మిన్నెసోటాలోని కంపెనీ కార్యకలాపాల నుంచి నేరుగా సరఫరా చేస్తారు. దీనివల్ల యునైటెడ్ స్టేట్స్‌లోనే పూర్తిస్థాయి ఉక్కు సరఫరా చైన్ ఏర్పాటవుతుంది. ఉక్కు దిగుమతులపై గతంలో తాను విధించిన 50 శాతం సుంకాల వల్లే అమెరికా ఉక్కు పరిశ్రమ వేగంగా పుంజుకుంటోందని ట్రంప్ అన్నారు. సుంకాలు చెల్లించకూడదనే ఉద్దేశంతోనే కంపెనీలు తమ ప్లాంట్లను నేరుగా అమెరికాలోనే నిర్మిస్తున్నాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికాలో తయారీ రంగానికి పెద్దపీట వేస్తున్నందుకు, ఈ అవకాశాన్ని కల్పించినందుకు మెసాబి మెటాలిక్స్ ఛైర్మన్ రేవంత్ రూయా ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. మెసాబి మెటాలిక్స్ సీఈఓ జో బ్రోకింగ్ మాట్లాడుతూ..నేషనల్ సెక్యూరిటీ, ఆటోమొబైల్స్, నౌకా నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అవసరమైన కీలకమైన ఉక్కు అవసరాలను ఈ ఫ్యాక్టరీ తీరుస్తుందని పేర్కొన్నారు. 1969లో భారతదేశంలో శశి రూయా, రవి రూయా సోదరుల చేత స్థాపించబడిన ఎస్సార్ గ్రూప్.. ఆయిల్, మైనింగ్, టెక్నాలజీ, రిటైల్ రంగాలలో విస్తరించింది. గుజరాత్‌లోని హజీరాలో దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని, వడినార్‌లో రెండో అతిపెద్ద రిఫైనరీని ఈ గ్రూప్ నిర్వహిస్తోంది. అంతేకాకుండా, యూకేలో షెల్ సంస్థకు చెందిన స్టాన్లో రిఫైనరీ కొనుగోలుతో పాటు, సౌదీ అరేబియాలో తక్కువ-కార్బన్ ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేసే ప్రణాళికల్లోనూ ఉంది.

# మయన్మార్‌లో వైమానిక దాడి..

**అరాకన్ ఆర్మీ ప్రాంతంలో సైన్యంపై దాడి.. 49 మంది మృతి, 58 మందికి గాయాలు**

**మయన్మార్ :** మయన్మార్ పశ్చిమ రఖైన్ రాష్ట్రంలో, తిరుగుబాటుదారుల బృందమైన అరాకన్ ఆర్మీ నియంత్రణలో ఉన్న ప్రాంతంలో సైన్యం జరిపిన వైమానిక దాడిలో కనీసం 49 మంది మరణించగా, 58 మంది గాయపడ్డారు. అరాకన్ ఆర్మీ, సహాయక చర్యలలో పాల్గొన్న ఒక అధికారి ప్రకారం, సోమవారం క్యౌక్తావ్ టౌన్‌షిప్‌లోని ఒక స్థానిక మార్కెట్ సమీపంలో ఒక యుద్ధ విమానం రెండు బాంబులను జారవిడిచింది. మృతులలో మార్కెట్ వ్యాపారులు, సరుకులు కొనడానికి వచ్చిన వినియోగదారులు, రోడ్డుపై నడుస్తున్న సాధారణ ప్రజలు ఉన్నారని చెబుతున్నారు. గాయపడిన వారిలో 22 మంది పరిస్థితి విషమంగా ఉందని అరాకన్ ఆర్మీ పేర్కొంది. ఘటనా స్థలంలోని సహాయక సిబ్బంది నుండి అందిన సమాచారం ఆధారంగా, రఖైన్‌లో సహాయక చర్యలలో పాల్గొంటున్న సీనియర్ అధికారి వాయ్ హ్యూన్ ఆంగ్ మృతుల సంఖ్యను ధృవీకరించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. ఆ మార్కెట్ రాష్ట్రంలోని ప్రధాన టోకు వ్యాపార కేంద్రాలలో ఒకటి, ఇది వివిధ ప్రాంతాల నుండి వ్యాపారులను, వినియోగదారులను ఆకర్షిస్తుంది. తమ నియంత్రణలో ఉన్న ప్రాంతంలో జరిగిన ఈ ఘటనను ఒక తీవ్రమైన వైమానిక దాడిగా పేర్కొంటూ, బాధ్యులైన పక్షాలు, సంస్థలపై సమర్థవంతమైన ప్రతీకార చర్యలు తీసుకుంటామని అరాకన్ ఆర్మీ హెచ్చరించింది. దాడి తర్వాత సోషల్ మీడియాలో విడుదలైన ఫోటోలు, వీడియోలలో కొన్ని భవనాలు తగలబడుతుండటం, వాహనాలు దెబ్బతినడం, సమీపంలోని వంతెనలో కొంత భాగం ధ్వంసం కావడం కనిపించింది. ఈ ఘటనపై మయన్మార్ సైన్యం ఇంకా స్పందించలేదు. అయితే, తాము కేవలం చట్టబద్ధమైన సైనిక నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటామని సైన్యం గతంలో పేర్కొంది. తిరుగుబాటు గ్రూపులు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపించింది. మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలేకు పశ్చిమాన సుమారు 340 కిలోమీటర్ల దూరంలో క్యౌక్తావ్ ఉంది. ఈ ప్రాంతం ప్రస్తుతం అరాకన్ ఆర్మీ నియంత్రణలో ఉందని చెబుతున్నారు.

# నిమ్స్ లక్ష్మీ భాస్కర్ కేసులో మరో 3.5 కోట్ల ఆస్తులు

**బినామీల ఇళ్లల్లో ఏసీబీ అధికారుల సోదాలు**

**నిమ్స్ బార్బర్ ఇంట్లో రూ.4.94 లక్షల నగదు**

**బంజారాహిల్స్ లో 2.70 కోట్ల విలువైన స్థలం**

**మహేశ్వరంలో రూ.57లక్షల విలువైన 3 స్థలాలు**

**రూ.9.63 కోట్లకు చేరిన లక్ష్మీ భాస్కర్ ఆస్తులు**

**మార్కెట్ విలువ రూ.100 కోట్ల పైనే: ఏసీబీ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ బినామీలపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. హైదరాబాద్‌లోని ఐదు ప్రాంతాల్లో ఆయనకు బినామీలుగా ఉన్న నిమ్స్ ఉద్యోగుల ఇళ్లల్లో మంగళవారం సోదాలు నిర్వహించి మరిన్ని ఆస్తులను గుర్తించారు. దాదాపు రూ.3.5 కోట్ల విలువైన ఆస్తులు, పెట్టుబడులకు సంబంధించిన ఆధారాలు ఈ సోదాల్లో బయటపడ్డాయి. నిమ్స్‌లో బార్బర్‌గా పనిచేస్తున్న ధన్‌రాజ్ అనే ఉద్యోగి ఇంట్లో జరిపిన సోదాల్లో రూ.4.94 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. మహేశ్వరంలో రూ.57లక్షల విలువైన మూడు స్థలాలు, బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో రూ.2.70 కోట్ల ఖాళీ స్థలానికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిమ్స్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న గణేష్ ఇంట్లో రూ.20 లక్షల విలువైన పెట్టుబడులకు సంబంధించిన పత్రాలను, ప్రైవేటు వ్యక్తికి అప్పుగా ఇచ్చిన రూ.3 లక్షల ప్రామిసరీ నోట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. రూ.20 లక్షల పెట్టుబడులు గణేష్ పేరిటే ఉన్న నేపథ్యంలో బినామీల పేరిట లక్ష్మీ భాస్కర్ భారీగానే పెట్టుబడులు పెట్టినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నెల 21న లక్ష్మీ భాస్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు జరిపి రూ.6.13 కోట్ల ఆస్తులకు సంబంధించిన పత్రాలు స్వాధీనం చేసుకోగా తాజాగా బయటపడిన వివరాలతో లక్ష్మీ భాస్కర్ ఆస్తులు రూ.9.63 కోట్లకు చేరింది. వాస్తవానికి ఈ ఆస్తుల మార్కెట్ విలువ రూ.100 కోట్ల వరకు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. లక్ష్మీ భాస్కర్ బినామీల ఇళ్లల్లో మంగళవారం సోదాలు జరగడంతో నిమ్స్ ఉద్యోగుల్లో కలకలం నెలకొంది. లక్ష్మీ భాస్కర్ దాదాపు 20 ఏళ్లుగా పరిపాలన విభాగంలోనే పనిచే స్తుండటం, తాత్కాలిక ఉద్యోగుల నియామకాల్లో భారీగా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్న క్రమంలో తాజా ఏసీబీ సోదాలు సంచలనం సృష్టిస్తున్నాయి.

# రాజీవ్ యువ వికాసం పునరుద్ధరణ

**పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు**

**గతంలో వాయిదా పడిన పథకానికి మోక్షం**

**దాదాపు 16.31 లక్షల దరఖాస్తులు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించి, వారి ఆర్థిక ఉన్నతిని కాపాడే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలుకు రంగం సిద్ధమవుతోంది. ఏడాదిన్నరగా ఎదురుచూస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని వచ్చే నవంబరు 19వ తేదీన లాంఛనంగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రస్తుతం ఈ పథకం అమలుకు ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లు లేదా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం లేదా సబ్సిడీ (రూ.50 వేల నుంచి రూ.4లక్షల వరకు) అందిస్తుంది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం రూ.6,240 కోట్లు కేటాయించింది. ఈ పథకానికి దరఖాస్తులు ఆహ్వానించగా రాష్ట్ర వ్యాప్తంగా 16,30,522 దరఖాస్తులు వచ్చాయి. ఈ పథకం తొలివిడతను గతేడాది జూన్ 2న ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకుని చివరి నిమిషంలో వాయిదా వేశారు. అయితే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ పథకాన్ని నవంబరులో ప్రారంభించాలని ఉన్నతాధికారులతో సోమవారం నిర్వహించిన సమీక్షలో స్పష్టం చేశారు. ఇప్పటికే అందిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని సూచించారు. తొలి విడతగా రూ.50వేల నుంచి రూ.లక్ష లోపు యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనార్టీస్ కార్పొరేషన్ల వారీగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించారు. రూ.50వేల నుంచి రూ.4లక్షల వరకు యూనిట్ ధర నిర్ణయించగా ఎక్కువమంది రూ.లక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. అన్ని కార్పొరేషన్లకు కలిపి రూ.50వేల లోపు విభాగంలో 1.59లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా 54,822 మంది దరఖాస్తు చేసుకున్నారు. రూ.50వేల నుంచి రూ.లక్ష లోపు 1.23లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని భావించినా 1.07లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక రూ.లక్షకు పైన విభాగానికి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు 1.07లక్షల మందికి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా 2.61లక్షల దరఖాస్తులు వచ్చాయి. రూ.2 నుంచి రూ.4లక్షల వరకు 1.05 లక్షల మందికి ఇవ్వాలని అనుకోగా.. 12.08లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలి విడతగా రూ.లక్ష లోపు విభాగంలో 2,81,190 మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావించగా 1,61,899 దరఖాస్తులే వచ్చాయి. దీంతో వీరంతా తొలి విడతలో లబ్ధిదారులుగా ఎంపికయ్యే అవకాశం ఉంది.

### పారదర్శకతకు పెద్దపీట

ప్రభుత్వం మొదటి విడత కింద రూ.50 వేల నుంచి రూ.లక్ష లోపు ఆర్థిక సహాయం/యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏడాది క్రితం వచ్చిన దరఖాస్తుల పరిశీలనను అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది. రూ.లక్ష లోపు రుణ సాయానికి పూర్తి రాయితీ ప్రకటించడంతో లబ్ధిదారు రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు.

## అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తనయులు

మొదటి పేజీ తరువాయి

రామ్మోహన్‌రెడ్డిని, వరంగల్-ఖమ్మం-నల్లగొండ స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని అభ్యర్థులుగా ప్రకటించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, సామ రామ్మోహన్‌రెడ్డి సుదీర్ఘ కాలంగా టీపీసీసీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. సర్వోత్తమ్‌రెడ్డి దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తనయుడు.





# నాడు నోట్ల రద్దు నేడు ఓట్ల రద్దు

**ఓట్ల చోరీకి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలి**

**సీఈసీ జ్ఞానేశ్, అమిత్ షా కూడా తప్పుకోవాలి..**

**తొలగించిన 13 కోట్ల పేర్లను తిరిగి చేర్చాలి**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం**

**నాడు నోట్ల రద్దు.. నేడు ఓట్ల రద్దు**

**జెన్‌జీని ఓటుకు దూరం చేసేందుకే ఫామ్-6లో ఏకపక్షంగా మార్పులు: మల్లికార్జున ఖర్గే**

**ఈవీఎం, ఓటరు జాబితా రెండూ ట్యాంపరింగే**

**2024 లోకసభ ఎన్నికలు ఫిక్స్ అయ్యాయి**

**నిరసనలతో ఆగం... ప్రతిఘటనలే: రాహుల్**

**జ్ఞానేశ్‌కు మేమేంటో చూపిస్తాం: కేసీ వేణుగోపాల్**

**రేవంత్, దామోదర్, రఘువీరారెడ్డి హాజరు**



న్యూఢిల్లీ, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): ఓట్ల చోరీకి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను తక్షణమే నిలిపివేయాలని కోరింది. ఈ ప్రక్రియలో తొలగించిన 13 కోట్ల 30 లక్షల మంది పేర్లను తిరిగి జాబితాల్లో చేర్చాలని తీర్మానించింది. మంగళవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశమైంది. సమావేశం దాదాపు రెండున్నర గంటలు సాగింది. సీపీపీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు ప్రియాంకాగాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సీనియర్ నేతలు పి.చిదంబరం, సచిన్ పైలట్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి(తెలంగాణ), డీకే శివకుమార్(కర్ణాటక), వీడీ సతీశన్(కేరళ), సుఖ్వీందర్ సింగ్ సుఖు(హిమాచల్ ప్రదేశ్) పాల్గొన్నారు. తెలంగాణ నుంచి సీడబ్ల్యూసీ సభ్యుడు, మంత్రి దామోదర రాజనర్సింహ, ఏపీ నుంచి రఘువీరారెడ్డి పాల్గొన్నారు. మొత్తం 68 మంది సభ్యులు సమావేశానికి వచ్చారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగడం లేదని జైరాంరమేశ్ విలేకరులతో అన్నారు. వేణుగోపాల్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘానికి, ప్రధాని-హోంమంత్రిలతో మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని ఆరోపించారు.

### తీర్మానంలో ఏముంది?

ఎన్నికల సంఘం(ఈసీఐ) ఒక్క వ్యక్తి నియంత్రణలో నడిచే సంస్థగా మారిపోయిందని సీడబ్ల్యూసీ తీర్మానం ఆరోపించింది. తోటి కమిషనర్లను సంప్రదించకుండానే సీఈసీ నిర్ణయాలు తీసుకుంటున్నారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. ఫారం-6 నిబంధనల్లో కమిషన్ అనుమతి లేకుండా, చట్ట విరుద్ధంగా మార్పులు చేసిందని తప్పుబట్టింది. "ఈ ఓట్ల చోరీని ప్రధాని, హోంమంత్రి తరపున సీఈసీయే దగ్గరుండి నడిపించారు. వారి ముగ్గురి రాజీనామా మినహా మరేదీ మన ప్రజాస్వామ్యాన్ని కాపాడలేదు" అని తీర్మానం స్పష్టం చేసింది. దోషులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఈ పోరాటం పార్లమెంటులో, న్యాయస్థానాల్లో, వీధుల్లో సాగుతుందని ప్రకటించింది. ఓటు హక్కును కాపాడుకోవడం కోసం జరుగుతున్న ఈ పోరాటం స్వాతంత్ర్య పోరాటంతో సమానమని అభివర్ణించింది.

### ఓట్ల రద్దు ఒక కుట్ర: ఖర్గే

వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రారంభోపన్యాసం చేశారు. పదేళ్ల క్రితం ప్రధాని మోదీ పెద్ద నోట్ల రద్దుతో దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని, ఇప్పుడు ఓట్ల రద్దుతో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్ జాబితాల రక్షకుడైన ఎన్నికల సంఘమే భక్షకుడిగా మారిందని అన్నారు. సొంత సహచరులే నమ్మని సీఈసీ జ్ఞానేశ్‌ను దేశం ఎలా నమ్ముతుంది? అని ఖర్గే ప్రశ్నించారు. మోదీ ఒత్తిడితోనే సీఈసీ ఇలా వ్యవహరించారని, అందువల్ల ప్రధాని నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 1988 డిసెంబరులో అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు అధికారం ఇచ్చారని ఖర్గే గుర్తు చేశారు. మోదీ మాత్రం జెన్‌జీ యువతపై కక్షతో ఫారం-6 నిబంధనలను గుట్టు చప్పుడు కాకుండా మార్చారని ఆరోపించారు. ఇలా పథకం ప్రకారం యువతను, పేదలను, దళితులను ఓటుకు దూరం చేస్తున్నారని అన్నారు. త్వరలో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని ఖర్గే గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఏ ఓటరూ హక్కు కోల్పోకుండా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### రెండు రకాల మ్యాచ్ ఫిక్సింగ్: రాహుల్

సమావేశంలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ, దేశంలో రెండు రకాల మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందన్నారు. ఈవీఎంలలో, ఓటరు జాబితాల్లో ఉద్దేశపూర్వక ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలు పూర్తిగా ఫిక్స్ అయ్యాయని ఆయన అన్నట్లు తెలిసింది. సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పిస్తూ 2023 డిసెంబరులో చేసిన చట్టం కూడా రాజ్యాంగ విరుద్ధం అని ఆయన అన్నట్లు సమాచారం. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికల అక్రమాలను కాంగ్రెస్ లేవనెత్తినపుడు చాలామంది నమ్మలేదని రాహుల్ గుర్తు చేశారు. వాస్తవాల ఆధారంగా పార్టీ ఇచ్చిన ప్రజెంటేషన్లతో రెండేళ్లలో వాతావరణం మారిందన్నారు. ఇప్పుడు ఈసీ వ్యవహారాలు బయట పడుతున్నాయంటే అది కాంగ్రెస్ పోరాట ఫలితమేనని చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలపై పోరాటంలో కాంగ్రెస్ ఒంటరి పోరాటానికి సిద్ధంగా ఉందని పార్టీ ముఖ్యనేత ప్రియాంకగాంధీ అన్నారు. దీనికోసం కాంగ్రెస్ ఎవరిపైనా ఆధారపడదని చెప్పారు. ఈ అంశాన్ని మొదటి నుంచీ కాంగ్రెసే లేవనెత్తుతోందని, ఒంటరిగానైనా పోరాడే సత్తా తమకు ఉందని అన్నారు. జ్ఞానేశ్ మొండిగా ఉంటారని, రాజీనామా చేయరని ఓ సభ్యుడు వ్యాఖ్యానించగా, "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయలేదా? రాజీనామా చేసే వరకు వీధుల్లో ఆందోళన కొనసాగిస్తాం" అన్నారు. జ్ఞానేశ్‌కు ఒక్కరోజు కూడా సీఈసీగా కొనసాగే నైతిక హక్కు లేదని కేసీ వేణుగోపాల్ అన్నారు. ఆయన ఒక పనిముట్టు మాత్రమేనని, నియంతలు ప్రజల విశ్వాసం కోల్పోయినపుడు అధికారంలో కొనసాగేందుకు ఇలాంటి సాధనాలను వాడుకుంటారని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ కానీ, సీఈసీ చర్యలు కానీ ప్రధాని, హోంమంత్రి అంగీకారం లేకుండా జరగేవి కావన్నారు.

# కేంద్రంపై సుప్రీం ప్రశ్నల వర్షం

**అన్ని ఔషధాలపై 16శాతం మార్జిన్ పరిమితి?**

**ఆస్పత్రిలోనే ఎందుకు కొనాలి?**

**కేంద్రానికి సుప్రీం ప్రశ్నలు**

**క్యాన్సర్ మందులను 10 రెట్ల అధిక ధరకు విక్రయించడంపై కేంద్రానికి సుప్రీం ప్రశ్న**



**న్యూఢిల్లీ :** ఆసుపత్రులు క్యాన్సర్ ఔషధాలను పది రెట్లు అధిక ధరకు విక్రయిస్తుండడం పట్ల సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇది కేవలం దోపిడీ కాదని, సామాన్య ప్రజల ప్రాణాలతో ఆడుతున్న చెలగాటమని అభివర్ణించింది. అసలు 'ఔషధ ధరల నియంత్రణ చట్టం, 2013' పరిధిలో ఎసెన్షియల్ (అత్యావశ్యకం), నాన్ ఎసెన్షియల్ (అత్యావశ్యకం కానివి) అంటూ మందుల ధరల విషయంలో ఎందుకు ఈ వ్యత్యాసమని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ సందర్భంగా కేంద్రాన్ని ప్రశ్నించింది. అన్ని ఔషధాల ఎంఆర్‌పీపై 16% మార్జిన్ (కొనుగోలు-విక్రయం మధ్య వ్యత్యాసం) పరిమితి ఎందుకు విధించరాదు? అని ప్రశ్నించింది. "కార్పొరేట్ ఆసుపత్రుల్లో క్యాన్సర్ ఔషధం విక్రయ ధర రూ.27,000 ఉండగా, దీన్ని రిటైలర్‌కు (ఫార్మసీ స్టోర్) రూ.2,700కే సరఫరా చేస్తున్నారు. ఈ లాభం అంతా ఎక్కడికి వెళుతోంది? ఎవరు ప్రయోజనం పొందుతున్నారు? ఆసుపత్రులు తమ అనుబంధ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని నిర్దేశిస్తున్నాయి. పేషెంట్ బయట వేరే ఏదైనా స్టోర్ నుంచి తెస్తే చికిత్సకు హామీ ఇవ్వడం లేదు. దీంతో సామాన్యులు నలిగిపోతున్నారు. ఎవరైనా ఫార్మాసిస్ట్ మానవతా దృక్పథంలో అదే ఔషధాన్ని రూ.2,700 విక్రయిస్తే.. అది నిజమైనదా? నకిలీదా? అని సందేహించేలా ఈ వ్యవస్థ మారిపోయింది. కార్పొరేట్ ఆసుపత్రులు వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయి. ఎక్కడా సేవాభావం కనిపించడం లేదు. దీనిపై కేంద్రం దృష్టి సారించాలి"అని జస్టిస్ మెహతా అన్నారు. కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. అధికారులతో ఈ అంశంపై చర్చించాల్సి ఉందని, రెండు వారాల సమయం ఇవ్వాలని కోరారు. దీంతో కోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 12కు వాయిదా వేసింది.

# కుంగుబాటులో 'ఉన్నత' విద్యార్థులు

**9 శాతం మందిలో ఆత్మహత్యా భావనలు**

**సామాజిక, లైంగిక వివక్షలకు ఆలవాలంగా ఉన్నత విద్యా సంస్థలు**

**ప్రవేశాల్లో కులం చూస్తున్న మేనేజ్‌మెంట్లు**

**మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యార్థినులకు ఫ్యాకల్టీ వేధింపులు**

**సుప్రీం నియమించిన టాస్క్‌ఫోర్స్ అధ్యయనంలో వెల్లడి**

**న్యూఢిల్లీ :** భవిష్యత్తు ఆశలతో ఉన్నత విద్యాసంస్థల్లో చేరుతున్న విద్యార్థుల్లో చాలామంది కుంగుబాటుకు, కొంతమందైతే ఆత్మహత్యా భావనకు గురి కావడం పట్ల సుప్రీంకోర్టు నియమించిన జాతీయ టాస్క్‌ఫోర్స్ బృందం ఆందోళన వ్యక్తం చేసింది. తాము కుంగుబాటుకు గురయ్యామని ఈ సంస్థల్లో చదువుతున్నవారిలో 15% మంది ఈ బృందానికి తెలపగా, 9% మంది తమకు చనిపోవాలనే ఆలోచనలు కలుగుతున్నాయని వెల్లడించారు. ఐఐటీల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎదురవుతున్న మానసిక, ఇతర సమస్యలపై అధ్యయనం చేసేందుకు గతేడాది మార్చిలో టాస్క్‌ఫోర్స్ బృందాన్ని సుప్రీంకోర్టు నియమించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రభట్ నేతృత్వంలోని ఈ టాస్క్‌ఫోర్స్ బృందం దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థలను సందర్శించి ఒక నివేదికను సిద్ధం చేసింది. ఆ నివేదికను సుప్రీంకోర్టుకు వచ్చే నెల 31న సమర్పించనుంది. అయితే, ఆర్టీఐ పిటిషన్ ద్వారా ఆ నివేదికలోని కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చాయి. అధ్యయనంలో భాగంగా 19 ఉన్నత విద్యాసంస్థలకు చెందిన 2.43 లక్షలమందిని టాస్క్‌ఫోర్స్ కలిసింది. టాస్క్‌ఫోర్స్ కలిసినవారిలో ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలకు చెందిన విద్యార్థులు 67 శాతం మంది ఉన్నారు. వీరిలో 34 శాతం మంది క్యాంప్‌సలో ఉన్నప్పటికీ, తమకు బయట ఉన్న భావనే కలుగుతోందని తెలిపారు. గత ఆరు నెలల కాలంలో అనేకసార్లు కుంగుబాటుకు గురయ్యామని, ఒంటరితనం భావన కొన్నివారాల తరబడి వేధించిందని 15 శాతం మంది చెప్పారు. గత ఏడాది కాలంలో ఆత్మహత్యా భావనకు తరచూ గురయ్యామని తొమ్మిది శాతం మంది తెలిపారు. దీనికి ముందు ఈ ఏడాది మొదట్లో స్థాయీ నివేదికను ఈ బృందం సమర్పించింది. "ఉన్నత విద్యాసంస్థల్లో సామాజిక వివక్ష తీవ్రంగా ఉంది. మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థినులపై లైంగిక వేధింపులు నిత్యకృతంగా మారాయి. వైద్య, న్యాయ, రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు చేయూత విషయంలో ఫ్యాకల్టీ లైంగిక వివక్షను ప్రదర్శిస్తోంది. హాస్టళ్లలో నైతిక పోలీసింగ్ కొనసాగుతోంది. నీట్-యూజీ, జేఈఈ ర్యాంకుల ద్వారా కుల గుర్తింపు పెద్ద సమస్యగా ఉంది. ప్రవేశాలు, శ్రేణీకరణ, భాషలో సమస్యలు, ఫ్యాకల్టీ శ్రద్ధ విషయంలో విద్యార్థులు కుల ఆధారిత అవమానాలకు గురి అవుతున్నారు" అని తన స్థాయీ నివేదికలో టాస్క్‌ఫోర్స్ తేల్చి చెప్పింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**100 పడకల ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే**



**ప్రజా దీవెన, కోదాడ:** ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మంగళవారం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతి, వైద్యులు--సిబ్బంది నియామకాలు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. కోదాడలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ. 26 కోట్ల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. కోదాడను భవిష్యత్‌లో మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 పడకల ఆసుపత్రిని చీూదీఎ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని, ఆసుపత్రి నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆసుపత్రి మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి, ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. క్యాడర్ స్ట్రెంత్ పూర్తిస్థాయిలో లేకపోయినా ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో అన్ని వ్యవహారాలు పారదర్శకంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ ఆసుపత్రిగా నిలిపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు తెలిపారు. సమావేశం లో ముందుగా నిన్న గుండె పోటుతో మరణించిన రేడియో గ్రాఫర్ కరుణాకర్ గారి మృతి పట్ల 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు , ఐజఊ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ దశరథ్ , =ఐఊ సూర్యనారాయణ , మున్సిపల్ కమిషనర్ రమాదేవి , వైద్యులు, అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్



**ప్రజా దీవెన, కోదాడ :** కోదాడ పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కోదాడ పట్టణంలో గంజాయి అక్రమ విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ముగ్గురు పట్టుబడగా, వారి నుంచి మొత్తం 3.3 కిలోల గంజాయి, 25 టోసెక్స్ కఫ్ సిరప్ బాటిళ్లు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని కన్నెగంటి ఈశ్వర గోపినాథ్ అలియాస్ నాని , బత్తుల మణి, బిహార్‌కు చెందిన పంకజ్ మండల్ గుర్తించారు. కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్డులోని ఆర్ఎస్ నగర్ సమీపంలోని ఖాళీ ప్లాట్ల వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. గంజాయి లావాదేవీలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకోగా.. మరో వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా గంజాయి లభించింది. అలాగే 25 టోసెక్స్ కఫ్ సిరప్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటనలో సింగారం వెళ్లే రోడ్డులోని పాత ఎఫ్‌సీఐ గోడౌన్ సమీపంలోని కంప చెట్ల వద్ద పంకజ్ మండల్‌ను పోలీసులు పట్టుకున్నారు. అతడు దాచిన 1. కిలో 300 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. బిహార్, ఏపీ--ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి కోదాడతో పాటు సూర్యాపేట, మిర్యాలగూడ, నేరేడుచెర్ల, మేళ్లచెర్వు పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ కేసులకు సంబంధించి మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్, ఎస్ఐ అజయ్ కుమార్, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామంలో అంగన్వాడీ సెంటర్-2 లో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కట్టా లక్ష్మి-వెంకటరెడ్డి మాట్లాడుతూ "గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలి. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది" అని అన్నారు. అంగన్వాడీ సూపర్ వైజర్ జ్యోతి మాట్లాడుతూ – "పోషణ మాసం ఉద్దేశం ప్రతి ఒక్కరికీ పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేయడమే. మొదటి వెయ్యి రోజులు బిడ్డ ఎదుగుదలకు చాలా కీలకం. ఈ సమయంలో ఇచ్చే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రక్తహీనత నివారణకు ఆకుకూరలు, పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, పద్మ, ఆశా కార్యకర్త సునీత, నాయకులు దొనకొండ అంజయ్య, గర్భిణీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక ఆదేశం**

**మురుగు నీరునిల్వతో రోగాలకు ఆహ్వానం**



**ప్రజా దీవెన, మునుగోడు:** మునుగోడు పట్టణంలో మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆయన మునుగోడు పట్టణంలోని పలు వార్డుల్లో గల్లీగల్లీ తిరిగి పరిశీలించారు. మునుగోడు పట్టణంలోని 1, 2, 3వ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే.. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా తది తర అంశాలపై స్థానికులను అ డి గి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా పలువురు మహిళలు త మ సమస్యలను ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లారు. పర్యటనలో కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు అడ్డంకులు ఉన్నట్లు గుర్తించిన రా జ్‌గోపాల్‌రెడ్డి.. వాటిని వెంటనే తొలగించి డ్రైనేజీ ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ట్రెంచ్‌లు ఏర్పాటు చేసి మురుగునీరు సాఫీగా వెళ్లే లా తక్షణ కార్యాచరణ ప్రారంభించాలని సూచించారు. మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వంటి విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. పరిసరాలను పరిశుభ్రం గా ఉంచినప్పుడే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. అదే సమయంలో డ్రైనేజీ కనెక్టివిటీ, చెత్త సేకరణ, డంపింగ్ యార్డు, చిట్యాల రోడ్డులోని మహాప్ర స్థానం వద్ద మౌలిక సదుపాయా లు వంటి సమస్యలను స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలోని భౌగోళిక స్థాయిలను (Earth Levels) సమగ్రంగా అంచనా వేసి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చే యాల్సిన అవసరం ఉందని రా జ్‌గోపాల్ రెడ్డి అన్నారు. ఇందుకో సం సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందించి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అ ధికారులకు సూచించారు. ప్రస్తు తం ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేప ట్టాలని మరోసారి స్పష్టం చేశారు. అనంతరం బుల్లెట్ నడుపుకుం టూ పట్టణంలోని పలు ప్రాంతా ల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, పం చాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో ఉద్రిక్తత

**డబుల్ బెడ్ రూమ్ డ్రా పద్ధతిలో అవకతవకలు జరిగాయంటూ ఆందోళన**



**ప్రజా దీవెన తుంగతుర్తి :** సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల డ్రా పద్ధతి మంగళవారం ఉద్రిక్తంగా మారింది. మద్దిరాల మండల కేంద్రంలో 75 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గాను కేవలం 50 ఇళ్లకు మాత్రమే డ్రా పద్ధతి ద్వారా అధికారులు లబ్ధిదారులకు కేటాయింపులు చేశారు. దీంతో డ్రా పద్ధతిలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ లబ్ధిదారులు నిరసన ధర్నా చేపట్టారు. అర్హులకు కాకుండా అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం, రసాబస జరిగింది. ఆందోళన ఉద్రిక్తంగా మారడంతో ఒక మహిళ పెట్రోల్ బాటిల్ తో అక్కడికి చేరుకుని ఒంటిపై పెట్రోల్ పోసుకుంటానంటూ నిరసన తెలిపింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆమెను అడ్డుకుని పెట్రోల్ బాటిల్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిరసన తెలుపుతున్న ఆందోళనకారులను చెదరగొట్టి, పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# అఖిలభారత 36వ రైతు మహాసభలు జయప్రదం చేయండి

**సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**



**ప్రజా దీవెన నాంపల్లి:** వీర తెలంగాణ పోరాట పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న అఖిల భారత 36వ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో రైతులు, వ్యాపారస్తులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రైతు సంఘం జాతీయ నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు, ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధర, నాణ్యమైన ఎరువుల సరఫరా, వ్యవసాయ రంగంపై ప్రభుత్వాల విధానాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నాంపల్లి ప్రాంతంలోని లక్ష్మీనాపురం రిజర్వాయర్‌ను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు అందించాలని నాగార్జున డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న భారత్--అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రైతాంగానికి ప్రమాదకరమని, విద్యుత్ సంస్కరణ బిల్లు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. ఢిల్లీలో రైతులు ఏడాది పాటు నిర్వహించిన పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు స్పందించకపోతే భవిష్యత్‌లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, కామిశెట్టి యాదయ్య, కామిశెట్టి శ్రీకాంత్, కోటిరెడ్డి, మోహన్ రెడ్డి, చలమల అశోక్ రెడ్డి, వీ యాదయ్య, తదితరులు పాల్గొన్నారులి

# తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ పారిశ్రామిక వేత్తలు తరలిరావాలి

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ కీలక అప్పీల్

**ప్రజా దీవెన, జర్మన్:** తెలంగాణ లో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను సద్వినియోగం చే సుకోవాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జర్మనీ పారిశ్రామికవేత్తలు, పె ట్టుబడిదారులకు పిలుపునిచ్చా రు. రాష్ట్రంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఫా ర్మా, లైఫ్ సైన్సెస్, ఇన్నోవేషన్, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని ఆయన పేర్కొన్నారు. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో తెలం గాణలో పెట్టుబడి అవకాశాలు, తెలుగు ప్రవాసులతో అనుసంధా నంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన మం డలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసా ద్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తది తరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన తెలంగా ణ ప్రతినిధులకు భారత కాన్సులే ట్ అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించా రు. అనంతరం







తెలంగాణలో అం దుబాటులో ఉన్న పెట్టుబడి అవ కాశాలు, పారిశ్రామిక రంగ అభి వృద్ధి, మౌలిక సదుపాయాలు, సాంకేతికత, ఇన్నోవేషన్ రంగాల పై చర్చించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడు తూ హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించింద న్నారు. జర్మనీతో పాటు యూర ప్‌లోని పారిశ్రామికవేత్తలు తెల గాణలోని పెట్టుబడి అవకాశాల ను పరిశీలించాలని కోరారు. విదేశాల్లో స్థిరపడిన తెలుగు ప్రజలు తమ మాతృభూమితో అను బంధాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర అ భివృద్ధిలో భాగస్వాములు కా వా లని ఆయన సూచించారు. పెట్టు బడులు మాత్రమే కాకుండా సాం కేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, అంతర్జాతీయ అనుభవాలను తెలంగాణకు తీసుకురావడంలో ప్రవాస తెలంగాణ వాసులు వార ధిగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో తెలుగు వారు తమ ప్రతిభతో ఉన్న త స్థానాలకు చేరుకోవడం గర్వ కారణమని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి అభివృద్ధికి తమవం తు సహకారం అందించాలని ఆ యన పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ డా. నరసిం హాచా ర్యులు, అసెంబ్లీ సెక్రెటరీ ఆర్. తి రుపతి, లేజిస్లేచర్ ప్రతినిధి బృం దం సభ్యులు, భారత కాన్సు లే ట్ అధికారులు, తెలుగు ప్రవా సులు తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల్లో 60వేల మంది విద్యార్థులకు పౌష్టికాహారం

**సయ్యద్ ముజావర్‌పేటలో ప్రపంచస్థాయి కేంద్రీకృత వంటశాల**
**రూ.9.60 కోట్లతో నిర్మాణం**
**1,029 విద్యాసంస్థలకు తాజా ఆహారం**
**నల్లగొండలో 7,972 మంది విద్యార్థులకు ప్రయోజనం**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, జూ నియర్ కళాశాలల్లో చదువుతు న్న వేలాది మంది విద్యార్థులకు మరింత నాణ్యమైన, పౌష్టికాహా రం అందించేందుకు భారీ స్థాయి కేంద్రీకృత వంటశాల రూపుదిద్దు కుంటోంది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం సయ్యద్ ముజావర్‌పేటలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ వంటశాలను వచ్చే 100 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావడ మే లక్ష్యంగా పనులు వేగంగా సాగుతున్నాయి. హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారి ట బుల్ ఫౌండేషన్ సహకారంతో చే పట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమి టెడ్ తన సీఎస్ఆర్ నిధుల నుం చి రూ. 9.60 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. వంటశాల అందుబాటులోకి వస్తే మొత్తం 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని సు మారు 60 వేల మంది విద్యార్థు లకు ప్రతిరోజూ తాజాగా తయా రు చేసిన పౌష్టికాహారం సరఫరా చేయనున్నారు.

### ఆధునిక సాంకేతికతతో వంట.. ప్యాకింగ్.. పంపిణీ

భారీ స్థాయిలో ఒకేచోట ఆహా రా న్ని తయారు చేయడంతోపాటు నాణ్యతా పరీక్షలు, ప్యాకింగ్, ర వాణా, పంపిణీ వ్యవస్థలను ఆ ధునిక సాంకేతికతతో అనుసంధానం చేయనున్నారు. పరిశు భ్ర త, ఆహార భద్రత, పోషక విలు వలు, నిర్ణీత సమయానికి ఆహా రం చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చే స్తున్నారు. ఈ ప్రాజెక్టును రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి పర్య వేక్షిస్తున్నారు. సింగరేణి, హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్, సూర్యాపేట--నల్లగొండ జిల్లా యంత్రాంగాలు, సంబం ధిత శాఖల మధ్య సమన్వయంతో పనులను ముందుకు తీసు కెళ్తున్నారు.

### 100 రోజుల్లో పూర్తి చేసేలా కా ర్యాచరణ

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడు తూ వంటశాలను 100 రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భవన నిర్మాణం, మౌలిక సదు పాయాలు, వంట, ప్యాకింగ్, ర వాణా, పంపిణీ వ్యవస్థలను సమాంతరంగా సిద్ధం చేస్తున్నా మని చెప్పారు. ప్రతి విద్యాసం స్థ కు నిర్ణీత సమయానికి తాజాగా తయారు చేసిన ఆహారం చేరేలా ప్రత్యేక రూట్ మ్యాప్ రూపొంది స్తున్నట్లు వివరించారు.

### నల్లగొండలో 7,972 మంది విద్యార్థులకు ప్రయోజనం

ఈ కేంద్రీకృత వంటశాల సేవలు సూర్యాపేట జిల్లాకే పరిమితం కాకుండా నల్లగొండ జిల్లాకూ విస్తరించనున్నాయి. నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి, వేముల పల్లి మండలాల్లోని 131 ప్రభు త్వ విద్యాసంస్థలకు ఇక్కడి నుం చే ఆహారం సరఫరా చేయనున్నారు. దీంతో ఆయా విద్యాసం స్థల్లో చదువుతున్న 7,972 మం ది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ కేంద్రీకృత వంటశాల ద్వారా అన్ని విద్యా సంస్థల్లో ఒకే స్థాయి పరిశుభ్రత, నాణ్యత, పోషక విలువలు, ఆ హార భద్రత ప్రమాణాలను పా టించే అవకాశం ఉంటుందని తె లిపారు. ఆహారం ఎలాంటి అం తరాయం లేకుండా ప్రతి పాఠ శాలకు చేరేలా పటిష్టమైన రవా ణా ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.

### పోషకాహారంతో చదువుపై మరింత దృష్టి

విద్యార్థుల్లో పోషకాహార లోపా న్ని నివారించడమే ఈ కార్యక్ర మం ప్రధాన లక్ష్యం. ప్రొటీన్లు, వి టమిన్లు, ఖనిజ లవణాలతో కూ డిన సమతుల ఆహారాన్ని అందించనున్నారు. ఉదయం పౌష్టి కాహారం తీసుకోవడం ద్వారా వి ద్యార్థుల శారీరక ఆరోగ్యంతో పా టు తరగతి గదిలో ఏకాగ్రత, అభ్యసన సామర్థ్యం మెరుగుప డేందుకు దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే విద్యార్థుల హాజరు, సమ యపాలన మెరుగుపడటంతో పాటు బడి మానేసే వారి సంఖ్య తగ్గేందుకు కూడా ఈ కార్యక్రమం ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడి న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇది అదనపు ప్రయోజ నం కలిగించనుంది.

### చిరుధాన్యాల వంటకాలకు ప్రాధాన్యం

మెనూలో చిరుధాన్యాలతో త యారు చేసే సంప్రదాయ పౌష్టిక వంటకాలను చేర్చాలని ప్రతి పా దించారు. ఇందుకోసం హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్, భారతీయ వ్యవసాయ ప రిశోధన మండలి--భారత చిరు ధాన్యాల పరిశోధన సంస్థ సహ కారంతో శాస్త్రీయంగా వంటకాల రూపకల్పన, పోషక విలువల ప్ర ణాళిక సిద్ధం చేయనున్నారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిట బుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు, అక్ష యపాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షుడు శ్రీ సత్య దౌర చంద్ర దాస మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి, వారు చ దువులో మెరుగైన ఫలితాలు సా ధించేలా సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

### విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టు బడి

మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమా ర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టుకు రూ. 9.60 కోట్ల సహాయం అందిం చిన సింగరేణి సంస్థకు కృతజ్ఞత లు తెలిపారు. ప్రభుత్వరంగ సం స్థలు తమ సీఎస్ఆర్ నిధులతో ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే మౌలిక సదుపాయాల ను ఎలా సృష్టించవచ్చో ఈ కేంద్రీ కృత వంటశాల చాటిచెబుతుందని పేర్కొన్నారు. వంటశాల అందు బాటులోకి వచ్చిన తర్వాత ప్రతి పనిదినం వేలాది మంది విద్యా ర్థులకు తాజాగా తయారు చేసిన పౌష్టికాహారం అందుతుందని మంత్రి తెలిపారు. సయ్యద్ ము జావర్‌పేట కేంద్రీకృత వంట శాల ను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపే లా అన్ని చర్యలు తీసు కుంటా మని వెల్లడించారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఆర్యవైశ్య నాయకులు



**ప్రజా దీవెన, కోదాడ :** నియోజకవర్గంలో సుమారు రూ. 2,000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి ని పట్టణ ఆర్యవైశ్యులైన రాయపూడి మిత్రమండలి సభ్యులు మంగళవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ ఇటీవల కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను విజయవంతం చేసి, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు సుమారు 5,650 ఉద్యోగ అవకాశాలను కోదాడకే తీసుకువచ్చి అందించినందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే కోదాడ పట్టణంలో నూతన బస్టాండ్, కోర్టు భవనం, వందపడకల ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ భవనం, ఆర్‌అండ్‌బీ భవనం, నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు రోడ్లు, మినీ ట్యాంక్ బండ్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తయ్యేలా ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అధికారులను సమన్వయం చేస్తున్నారని కొనియాడారు. “అభివృద్ధి పనులు పరుగులు పెట్టేలా నిరంతరం కృషి చేస్తున్న పద్మావతి రెడ్డి కోదాడ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండటం మన అదృష్టం” అని ఆర్యవైశ్య నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్యవైశ్య పెద్దలు ఓరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ, ఇమ్మడి సతీష్ బాబు, వంగవీటి గురునాథం, బండారు శ్రీనివాసరావు, బెలిదె అశోక్, బూరెల కరుణాకర్, చీదేళ్ల హనుమంతరావు, యలగందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 115 మంది లబ్ధిదారులకు CMRF చెక్కుల పంపిణి



**ప్రజా దీవెన, కోదాడ:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోదాడ నియోజకవర్గంలోని మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూడు మండలాలకు చెందిన 115 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 48,56,650 విలువైన CMRF చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు అందజేశారు. మండలాల వారీగా వివరాలు: మోతె మండలం: 41 చెక్కులు - రూ. 17,06,550హ- మునగాల మండలం: 34 చెక్కులు రూ. 14,20,500- నడిగూడెం మండలం: 40 చెక్కులు - రూ. 17,29,600 మొత్తంగా 115 చెక్కులు - రూ. 48,56,650 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రసవం వేళ ఊపిరి కష్టమైనా.. తల్లీబిడ్డను కాపాడిన వైద్యులు




**ప్రజా దీవెన, కోదాడ :** తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జోష్ణ మాట్లాడారు. చిన్ననాటి నుంచి పోలియోతో పాటు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్-2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న ఆమె 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస సమస్యతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఐసీయూలో ఉంచి దీఅూ్రూ శ్వాస సహాయం అందిస్తూ నిరంతరం పర్యవేక్షించారు. పల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, నియోనాటాలజీ నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి రీజినల్ అనస్థీషియాతో సిజేరియన్ నిర్వహించారు. 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు. ప్రసవం అనంతరం తల్లికి ఐసీయూలో దీఅూ్రూ కొనసాగించి ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత డిశ్చార్జి చేశారు. క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రామకృష్ణ, యుగంధర్ బట్టు మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్ రెడ్డి, వెంకటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు .

# ఆరు నెలలు రేషన్ తీసుకోకపోతే కార్డు అంతే సంగతులు

**కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**
**1.58 కోట్ల రేషన్ కార్డులపై అక్టోబర్ 1 నుంచి చర్యలు**
**బోగస్, డూప్లికేట్ కార్డుల ఏరివే తకు కసరత్తు అర్హులకు 3 నెలల గడువు**

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ:** రేషన్ కార్డుల ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వ రుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని కార్డులను గుర్తించి, అక్టోబర్ 1 నుంచి తా త్కాలికంగా డిసేబుల్ చేసే ప్రక్రి యను ప్రారంభించనున్నట్లు ఓ ప్రముఖ జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ ప్రక్రియలో దేశవ్యా ప్తంగా సుమారు 1.58 కోట్ల రేష న్ కార్డులు హోల్డ్‌లోకి వెళ్లే అవకా శం ఉన్నట్లు సమాచారం.



### బోగస్ కార్డులపై ప్రత్యేక దృష్టి

నకిలీ, డూప్లికేట్ రేషన్ కార్డులు, మరణించిన వ్యక్తుల పేర్లతో కొన సాగుతున్న కార్డులు, అర్హత లేని లబ్ధిదారులను గుర్తించి తొలగిం చేందుకు కేంద్రం ఇప్పటికే డిజి ట లైజేషన్, ఆధార్ అనుసంధానం, బయోమెట్రిక్ సీడింగ్, ఈ-కేవైసీ వంటి విధానాలను అమలు చే స్తోంది. కేంద్ర ఆహార శాఖ వెల్ల డించిన వివరాల ప్రకారం, నవం బర్ 2024 నాటికి దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియల ద్వారా సుమారు 5.8 కోట్ల బోగస్ రేషన్ కార్డులను తొలగించినట్లు తెలిపింది.

### వెంటనే రద్దు కాదు.. మూడు నెలల అవకాశం

ఆరు నెలలుగా రేషన్ తీసుకోని కార్డులను ముందుగా తాత్కాలి కంగా డిసేబుల్ చేయనున్నట్లు స మాచారం. అయితే లబ్ధిదారుల పేర్లను వెంటనే శాశ్వతంగా తొల గించబోరని సంబంధిత వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియా పేర్కొంది. కార్డు డిసేబుల్ అయిన తర్వాత తాము నిజమైన అర్హు లమేనని నిరూపించుకునేందుకు మూడు నెలల సమయం ఇవ్వ నున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవధి లో క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేస్తే అర్హత ఉన్న కార్డులను తిరిగి యాక్టివేట్ చేసే అవకాశం ఉంటుందని సమాచారం.

### రాష్ట్రాల వారీగా లెక్కలు

ఆరు నెలలుగా రేషన్ తీసుకోని కార్డులను ఇప్పటికే వర్గీకరించే ప్ర క్రియ కొనసాగుతున్నట్లు తెలు స్తోంది. రాష్ట్రాల వారీగా వివరా లను సేకరించి, అర్హత లేని కార్డులను గుర్తించే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచా రం. అధికారికంగా రాష్ట్రాల వారీ గా తుది సంఖ్యలు వెల్లడైన త ర్వాత ఈ ప్రక్రియపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# విబిజి రాంజి కింద ఆసిఫ్ నగర్ కాలువలో పూడికతీత





**ప్రజా దీవెన, నార్కట్ పల్లి:** విబిజి రాంజి కింద ఆసిఫ్ నగర్ కాలువలో పూడికతీతతో పాటు, గుర్రపు డెక్క ,నాచులను తొలగిం చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. మం గళవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, అక్కినే పల్లి నుండి చిప్పలపల్లి వరకు ఆ సిఫ్ నగర్ కాలువను పరిశీలిం చారు.అసిఫ్ నగర్ కాలువలో పూడిక తీత, గుర్రపుడెక్క, నా చు, తూటి ఆకులు ఉండడంవల్ల నీరు కిందికి వెళ్ళటం లేదని, త ద్వారా ఆయకట్టుకు నీరందడం లేదని తెలుసుకున్న జిల్లా కలెక్ట ర్ మోటార్ సైకిల్ పై సుమారు 4.5 కిలోమీటర్ల వరకు కాలువ ను పరిశీలించారు.అనంతరం డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తో మాట్లా డుతూ ఆసిఫ్ నగర్ కాలువలో అవసరం ఉన్న చోట విబీజీ రాంజీ కింద గుర్రపు డెక్క, నాచు, పూడిక తొలగించే చర్యలు చేప ట్టాలని, పనులు చేపట్టేందుకు అంచనాలు సిద్ధంగా ఉంచుకోవా లని, పనులు చేపట్టే అన్ని గ్రా మాలలో గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేయాలని చెప్పారు. ఆసిఫ్ నగర్ కాలువలో పూడికతీత,గుర్రపు డెక్క,నాచు,తూటి ఆకులు తొలగించేందుకు వీలుగా మార్చి, ఏప్రిల్ నెలలోనే నీటిని ఆపివేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా ఏర్పడిన చిప్పలపల్లి గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ అంజిరెడ్డి తో మాట్లాడుతూ మహిళా సంఘ భవనంతో పాటు, గ్రామపంచా యతీ భవనాన్ని ఉపయోగించు కుంటున్నారా? లేదా అని ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డి ఓ శేఖర్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ సు నీత,ఏ ఈ శరత్ చంద్ర, వర్క్ ఇ న్స్పెక్టర్ సత్యనారాయణ, అక్క నపల్లి సర్పంచు రాజు ,ఆర్ఐ సైదులు, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, చిప్పలపల్లి సర్పంచ్ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కొత్త ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్ట భద్రుల నియోజకవర్గంలో ఓటరు నమోదు,కొత్త ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసినట్లు జిల్లా కలెక్ట ర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎన్నికల ఓటరు జాబితాపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదు నోటిఫికేషన్ షెడ్యూల్ ఈనెల 28న విడుదల చేయడం జరిగిందని, దినపత్రికలతో పాటు, జిల్లా కలెక్టర్, ఏ ఈ ఆర్వో కార్యాలయాలలో ప్రచురించిన ట్లు తెలిపారు. అక్టోబర్ 15 న, తిరిగి అక్టోబర్ 25 న మరోసారి దినపత్రికలలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. వరం గల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయే ట్ ఎన్నికలలో ఓటరుగా నమో దు చేసుకునేందుకు ఫారం -18 లో నవంబర్ 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని, నవంబర్ 25 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, ముసాయిదా ఓటరు జాబితా పై నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25న అభ్యంతరాల పరిష్కారం ఉంటుందని, డిసెం బర్ 30 న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరంగల్- ఖ మ్మం -నల్గొండ గ్రాడ్యుయేట్ ఎ న్నిక 12 జిల్లాల పరిధిలోకి వ స్తుందని ,నల్గొండ అడిషనల్ కలె క్టర్ ఈ ఎన్నికలకు ఎలాక్టోరల్ రి జిస్ట్రేషన్ అధికారిగా (ఈ ఆర్ ఓ) గా వ్యవహరిస్తారని, సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, తహసిల్దార్లు ఏఈఆర్వోలుగా వ్యవహరిస్తా రని వెల్లడించారు. ఈ ఎన్నికల లో ఓటరుగా నమోదు చేసుకో వాలనుకునే వారు ఫారం 18 లో నమోదు చేసుకోవాలని ,ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్ లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చని , అయితే ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ఓటర్లను ప్రోత్సహించాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఈ ఎన్నికలకు మొత్తం నియోజకవర్గం వారిగా 605 పోలింగ్ కేంద్రాలు ఉండగా, నల్గొండ జిల్లాలో 97 ఉన్నాయని, అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2024 ఎన్నికలలో ఓటు హక్కు ఉన్నవారు కూడా ఇప్పుడు కొత్తగా ఓటరు గా నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదుకు పారం- 18 తో పాటు, తప్పనిసరిగా సొంత ధ్రువీకరణ తో పాటు,గజిటెడ్ అధికారి చే ధ్రువీకరణ సమర్పించాలని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటరు గా నమోదయ్యేందుకు నిర్దేశించిన తేదీ నవంబర్ 1 ,2026 కు మూడేళ్ల ముందు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, ఈ నియోజకవర్గ నివాసి అయి ఉండాలని వెల్లడించారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటరు గా నమోదుకు జిల్లాలో ఇప్పటివరకు 3565 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ మంది ఓటర్లుగా నమోదు చేసుకునేం దుకు దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం కల్పించడం జరుగుతుందని, అలాగే మున్సిపల్ వాహనాల ద్వారా ప్రచారం కల్పిస్తామని తెలిపారు . ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ )పై కలెక్టర్ మాట్లాడుతూ డాక్యుమెంట్ల పరిశీలన కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇంకా 72,000 డాక్యుమెంట్స్ పరిశీలించాల్సి ఉందని తెలిపారు. బిఎల్ఓ లు అవసరమైన దృవపత్రాలను స్వీకరిస్తున్నారని, పరిశీలన కార్యక్రమాన్ని ఈ వారంలో పూర్తి చేస్తామని , సర్ లో భాగంగా ఓట్లను తొలగించడం జరుగుతుందన్న అపోహలను నమ్మవద్దని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ నుండి బక్క పిచ్చయ్య, సిపిఎం పార్టీ నుండి నర్సిరెడ్డి, టిడిపి పార్టీ నుండి రవి , ఆమ్ ఆద్మీ పార్టీ తరపున డాక్టర్ అన్సారి, అద్దంకి రవీందర్, ఎంఐఎం పార్టీ నుండి రఫీయు ద్దిన్ తదితరులు హాజరయ్యారు.

# సైబర్ మోసాల నివారణపై అవగాహన కార్యక్రమం




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ సేవలు, సైబర్ మోసాల నివారణ మరియు RBI Retail Direct పథకంపై అవగాహన కల్పించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI), నల్గొండ జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ూవీ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు తదితర వివిధ డిజిటల్ బ్యాంకింగ్ సేవల గురించి అవగాహన కల్పించారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో పాటించాల్సిన సురక్షిత పద్ధతులను అధికారులు వివరించారు. వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని గోప్యంగా, భద్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను ప్రత్యేకంగా వివ రించారు.అలాగే, పెరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఫిషిం గ్ దాడులు, అధిక రాబడులు ఇస్తామని హామీ ఇచ్చే మోస పూరిత పెట్టుబడి పథకాలు వం టి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాల ని సూచించారు. సైబర్ మోసా నికి గురైన వెంటనే జాతీయ సై బర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

అదేవిధంగా, RBI Retail Direct Scheme గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా వ్యక్తులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో Retail Direct Gilt Accountను ప్రారంభించి, ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టి బడులు పెట్టవచ్చని వివరించా రు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారు లు రాజ్‌కుమార్ డాడ్గే, శ్రీ పిండి గణేష్ సాగర్, SBI లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తూడి శ్రామిక్ , నాగార్జు న ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, జఖీూ సభ్యులు మరియు కళాశా ల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలానికనుగుణంగా విద్యార్థులకు నవీకరించిన జ్ఞానం అందించాలి

**- విశ్రాంత ఐఏఎస్ అధికారి, మా జీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి**




**ప్రజా దీవెన, నల్లగొండ:** మారుతున్న కాలానికి అనుగు ణంగా విద్యార్థులకు నవీకరించి న జ్ఞానాన్ని అందించేందుకు ఆర్టి ఫిషియల్ ఇంటలిజెన్సీ (కృత్రిమ మేధస్సు) బాగా ఉపయోగపడు తుందని విశ్రాంత ఐఏఎస్ అధికా రి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిష నర్ సి. పార్థసారథి అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్ట ర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఎంఈఓ లు, స్కూల్ అసిస్టెంట్లు , ఎమ్మా ర్పీలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్స న్ లకు ఉద్దేశించి" ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మెరుగైన బోధన" పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతి థిగా హాజరయ్యారు. కాలానుగుణంగా సాంకేతికత పెరుగుతూ వస్తున్నదని, అదే సమయంలో బోధించే విధానంలో కూడా మార్పులు వస్తున్నాయని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత విద్యార్థులకు బోధించడంలో ఉపాధ్యాయుల పాత్ర పై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ చాలా శక్తివంతమైన ఆయుధమని, దీన్ని ఎంత బాగా సద్వినియోగం చేసుకుంటే అంత ఫలితం ఉ ంటుందని, ఇది ఒక రకంగా చెప్పాలంటే మంచి సహాయకుడిగా పనిచేస్తుందని, వృత్తిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ని ఎలా వాడుకోవాలో ఆలోచించాల్సి ఉ ందని అన్నారు. ప్రస్తుతం ప్రతి రంగంలో, ప్రతి ఒక్కరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఆధారపడుతున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు, పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని, నివేదికలను వేగంగా రూపొందించే అవకాశం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి పసివాడు మనసు తెలుసుకోవడం చాలా కష్టమని, కానీ ఉపాధ్యాయుడు పిల్లల మనసును బాగా అర్థం చేసుకుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో ఉ పాధ్యాయుల మేధస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోడైతే ఇంకా మంచి బోధనను అందించవచ్చన్నారు .సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉంటుందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన లేకపోతే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినవారు ఎదుటి వ్యక్తులను మోసం చేసే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు లో విద్యార్థులకు నవీకరించిన జ్ఞానాన్ని అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.



జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారాల్సిన అవసరం ఉందని, ప్రతిరోజు బోధనతోపాటు, పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలతో పని భారం పెరుగుతున్నదని, ప్రత్యేకించి రిపోర్టు, ఎఫ్ఆర్ఎస్ ,అటెండెన్స్, మిడ్ డే మీల్స్ ,ఫిజిక్స్ వాలా తదితర రిపోర్టుల తయారీకి ఏఐని ఎలా వినియోగించుకోవాలో ఉపాధ్యాయులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చేయవచ్చని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ను వినియోగించుకొని ప్రతిరోజు కార్యక్రమాలను సులభంగా చేసుకోవచ్చో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఎస్ సి ఈ ఆర్ టి రిసోర్స్ పర్సన్ లక్ష్మీనాదం, తదితరులు ఉన్నారు.

# నల్గొండలో లీగల్ మెట్రాలజీ శాఖ కొరడా13 కేసులు నమోదు

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్గొండ పట్టణంలో తూకాలు, కొలతల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కూరగాయల దుకా ణాలు, ఇనుము--హార్డ్వేర్, శాని టరీ దుకాణాల్లో విస్తృతంగా తని ఖీలు నిర్వహించారు.తనిఖీల్లో తూకాలు, కొలతల పరికరాల ధృ వీకరణ, స్టాంపింగ్ చెల్లు బాటు, కొలతల ఖచ్చితత్వంతో పాటు ప్యాకేజ్డ్ వస్తువులపై తప్పనిస రిగా ముద్రించాల్సిన వివరాలను అధికారులు పరిశీలించారు. ని బంధనలను ఉల్లంఘించిన వ్యా పార సంస్థలను గుర్తించి మొత్తం 13 కేసులు నమోదు చేశారు. జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ కె. వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాల్సిందే

తూకాలు, కొలతల పరికరాలను నిర్ణీత కాలవ్యవధిలో ధృవీకరించించుకుని, చెల్లుబాటు అయ్యే స్టాంపింగ్‌తోనే వినియోగించాలని అధికారులు వ్యాపారులకు సూచించారు. ప్యాకేజ్డ్ వస్తువులపై చట్టపరంగా నిర్దేశించిన అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రకటించాలని స్పష్టం చేశారు. వినియోగ దారు లకు ఎలాంటి అన్యాయం జరగ కుండా, తూకాలు--కొలతల్లో పారదర్శకతను నిర్ధారించేందుకు లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అ ధికారులు తెలిపారు.



# నల్గొండలో మహిళలకు న్యాయ సహాయంపై అవగాహన




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ఆరోగ్యం, న్యాయ హక్కులు, సామాజిక భద్రత, జీవనోపాధి అవకాశాలపై అవగాహన కల్పిం చడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ సేవలకు అనుసంధానం చేసే ల క్ష్యంతో నల్గొండలో ప్రత్యేక అవ గాహన కార్యక్రమం నిర్వహిం చారు. మహిత వాలంటరీ ఆర్గనై జేషన్ ఆధ్వర్యంలో SBI Trust సహకారంతో అమలు చేస్తున్న శక్తి ప్రాజెక్టు, DAPCU--నల్గొండ సమన్వయంతో ఈ కార్యక్రమా న్ని నిర్వహించింది. వాణిజ్య లైంగిక కార్యకలాపాల్లో ఉన్న మహి ళలు, వారి పిల్లలకు ఆరోగ్య సేవలు, HIV/STI నివారణ, ఉచిత న్యాయ సహాయం, రక్షణ, సా మాజిక భద్రత, జీవనోపాధి అ వకాశాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో డా. కె. రాహుల్, ఐవీడబ్యూ, నల్గొండ, హిమాబిందు, ఐూబూ కార్యద ర్శి, రమేష్ శేఖర్ రెడ్డి, మహిత ప్రాజెక్టు తదితరులు పాల్గొని మా ట్లాడారు.

### ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

డా. కె. రాహుల్ మాట్లాడుతూ మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. HIV, లైం గికంగా సంక్రమించే వ్యాధుల (STI) నివారణపై అవగాహన పెంచుకోవడంతో పాటు, వ్యా ధులను ప్రారంభ దశలోనే గుర్తిం చి చికిత్స పొందడం ద్వారా మె రుగైన ఆరోగ్యాన్ని కాపాడుకోవ చ్చని వివరించారు. మాతా, శిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చా లని, ప్రభుత్వం అందిస్తున్న ఆ రోగ్య, సామాజిక సంక్షేమ పథకా లను సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు.

### ఉచిత న్యాయ సేవలపై అవగాహన

DLSA కార్యదర్శి శ్రీమతి హిమా బిందు మాట్లాడుతూ అవసరమై న వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం, న్యా య సేవలపై వివరించారు. తమ హక్కులు, చట్టపరమైన రక్షణ లు, అందుబాటులో ఉన్న న్యా య సేవలపై ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉ ండాలని సూ చించారు. అవసరమైన సంద ర్భాల్లో సంబంధిత న్యాయ సేవా సంస్థలను సంప్రదించాలని తెలి పారు.

### గౌరవం, గోప్యతకు ప్రాధాన్యం

మహిళలకు గౌరవం, గోప్యత, వివక్ష రహిత సేవలు అందడంతో పాటు సమానంగా ఆరోగ్య, న్యా య, సామాజిక సంక్షేమ సేవలు అందుబాటులో ఉండాల్సిన అవ సరాన్ని కార్యక్రమంలో వివరిం చారు. అలాగే మహిళలు, వారి పిల్లలను ప్రభుత్వ ఆరోగ్య సేవ లు, సామాజిక భద్రత పథకాలు, జీవనోపాధి అవకాశాలు, న్యాయ సహాయం, రక్షణ, ఇతర సంక్షేమ సేవలతో అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని అధికారు లు, నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో డా. శంకర్, ప్రోగ్రామ్ ఆఫీసర్, డా. నాగేష్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ , CWC చైర్మన్, CDPO, గణేష్, CDPO, కలావతి, అంజయ్య గౌడ్, వి. సుధాకర్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజ ర్ తో పాటు మహిత వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొ న్నారు. మహిళలు, వారి పిల్లలకు అవసరమైన ఆరోగ్య, న్యాయ, సామాజిక భద్రత, రక్షణ, జీవ నోపాధి సేవలను చేరువ చేయ డంలో ఈ అవగాహన కార్యక్ర మం కీలక వేదికగా నిలిచింది.

# ఆర్టీసీ ఎన్నికలపై ఎంప్లాయిస్ యూనియన్ సమరశంఖం




### అక్టోబర్ 9న గుర్తింపు సంఘ ఎన్నికల

### బస్సు, నిచ్చెన గుర్తులపై ఓటు వేయాలని పిలుపు

**ప్రజా దీవెన, నల్లగొండ:** టీజీఎ స్ఆర్టీసీ గుర్తింపు సంఘ ఎన్నికల నేపథ్యంలో ఎంప్లాయిస్ యూని యన్ నల్లగొండ రీజనల్ కమిటీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. రాష్ట్ర సహాయ కార్యద ర్శి పాండురంగయ్య అధ్యక్షతన నిర్వహించిన రీజనల్ కమిటీ సమావేశంలో ఎన్నికల వ్యూ హం, కార్మికుల సమస్యలు, ఐక్య కూటమి విజయంపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా టీజీ ఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్య దర్శి పాటి అప్పారావు మాట్లా డుతూ అక్టోబర్ 9, 2026న ఆ ర్టీసీలో గుర్తింపు సంఘ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ప్రతి యూనియన్ కార్యకర్త అ ప్రమత్తంగా పనిచేసి రాష్ట్ర గు ర్తిం పు కోసం బస్సు గుర్తుకు, నల్లగొం డ రీజన్ స్థానిక గుర్తింపు కోసం తెలంగాణ మజ్దూర్ యూనియన్ నిచ్చెన గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా హైదరాబా ద్‌లో ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసినట్లు అప్పారావు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే దిశగా కృషి చేయడంతో పాటు కార్మికులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. టికెట్ తీసుకునే బాధ్యత పూర్తిగా ప్రయాణికుడిదే అయ్యే విధంగా చర్యలు తీసుకుని ఉ ద్యోగులపై ఉన్న ఒత్తిడిని తగ్గించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మూడు రోజుల సమ్మె సందర్భంగా అంగీకరించిన 32 డిమాండ్లను అమలు చేయించేందుకు ఈడీల కమిటీపై ఒత్తిడి తీసుకొస్తామని వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి వర్గాలపై అప్పారావు పలు విమర్శలు చేశారు. యూనియన్ గుర్తుల విషయంలో మార్పులు చేస్తూ కార్మికుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమైన వారు ఇప్పుడు ఎన్నికల సమయంలో కార్మికుల ముందుకు వస్తున్నారని విమర్శించారు. అయితే ఇవన్నీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల ఆరోపణలేనని గమనించాల్సి ఉ ంది. రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ రీజన్‌లో బస్సు, నిచ్చెన గుర్తులకు అత్యధిక ఓట్లు సాధించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఐక్య కూటమి అభ్యర్థుల విజయానికి డిపో స్థాయి నుంచి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు బాసాని వెంకటయ్య, పాండురంగయ్య, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎన్.ఆర్.సి. రాజు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నందన్‌తో పాటు నల్లగొండ రీజన్‌లోని వివిధ డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు. పొత్తులో భాగంగా నల్లగొండ రీజన్‌లో తెలంగాణ మజ్దూర్ యూనియన్‌కు కేటాయించిన నిచ్చెన గుర్తుకు, రాష్ట్ర గుర్తింపు సంఘం కోసం బస్సు గుర్తుకు ఓట్లు వేయించాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమన్వయం తో పనిచేసి ఎంప్లాయిస్ యూని యన్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఐక్య కూటమిని గెలిపించేందుకు కృషి చేస్తామని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు. ఏ.ఎల్. స్వామి, వి.ఎ స్.రెడ్డి, జంగయ్య, హరి, వెంక న్న, సోమేష్, మహేందర్, సోమ య్య, ఎస్.కె. పర్వేజ్, ఎన్.సి. సైదులు, వి.జె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి

### చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ హామీల ను అమలు చేయాలి





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు వెంటనే విడుదల చేయడంతో పాటు దళితుల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినేని జాని ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఈడీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నకిరేకంటి మొగులయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకురీ నర్సింహ మాట్లాడుతూ.. గత మూడు ఆర్థిక సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. బడ్జెట్‌లో నిధులు ప్రకటించినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో దళితుల సంక్షేమ పథకాలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. దళిత యువతకు స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం, జీవనోపాధి కల్పించే పథకాలను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో రూ.40 కోట్లు ప్రకటించినప్పటికీ రాష్ట్రంలోగానీ, జిల్లాలోగానీ నిధుల వినియోగంపై స్పష్టత లేదని పేర్కొంటూ.. ఎస్సీల అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీసుకున్న చర్యలను వెల్లడించాలని కోరారు. అర్హులైన దళితులకు ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అంకురీ నర్సింహ డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల దళిత డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచ రణ ప్రకటించాలని కోరారు.

### వారం రోజుల్లో కార్యాచరణ ప్రకటించాలి

ఎస్సీల హక్కులు, ఆర్థిక సాధికారత కోసం బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం పోరాడుతుందని అంకురీ నర్సింహ స్పష్టం చేశారు. ప్రభుత్వం వారం రోజుల్లో ఎస్సీ సంక్షేమంపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరపు లింగస్వామి, మాస శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షుడు పేరిక మునికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉబ్బపల్లి నంద, చిత్రం ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేదరి సైదులు, జిల్లా కోశాధికారి అదిమల్ల దేవేందర్, జిల్లా నాయకులు చింతపల్లి వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలిమేర నర్సింహ, నల్లగొండ లింగయ్య, ఎర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల కోసం దేవుళ్లను విడతీస్తావా..

### సిఎం రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ ఆగ్రహం

**హైదారాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఉత్తర, దక్షిణ భారత రాజకీయ సంస్కృతిని ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము శివ భక్తులమని, ఉత్తరాదిలో రాముడి భక్తులు ఎక్కువగా ఉంటారని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా, శివుడు పేదల దేవుడైతే, రాముడు సంపన్నుల దేవుడని చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. భారతీయ జనతా పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాముడిని ఉ పయోగించుకుంటోందని, జై శ్రీరామ్ అంటూ లబ్ధిపొందుతూ రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు.

# బిఆర్ఎస్ కార్యకర్తపై దాడి, ఎస్పీ కి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఫిర్యాదు





**ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్:** నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి ఘటన రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. మర్రూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు షేక్ మొహమ్మద్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిపై విచారణ జరిపి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నల్గొండ జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడు తూ.. మర్రూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సరికావని షేక్ మొహమ్మద్ సోషల్ మీడియా ద్వారా స్పందించడంతో సదరు వ్యక్తి మరింత రెచ్చిపోయి, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో ఆయనపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దాడిలో గాయపడిన షేక్ మొహమ్మద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, ఆయనపైనే కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు. బాధితుడికి న్యాయం చేయాలని పోలీసు అధికారులను కలిసేందుకు వెళ్లినప్పటికీ కనీస మర్యాద కూడా ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### రామన్నపేట ఘటనపైనా ఫిర్యాదు

రామన్నపేట మండలంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎస్సీ యువకులపై దాడి జరిగినప్పటికీ, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా పిటిషన్ తీసుకోవడం లేదని చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నా రు. బీఆర్ఎస్ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడులు, వేధింపులకు పాల్పడుతున్నారని చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలకు అడ్డుకట్ట వేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరినట్లు తెలిపారు.

# పైన పటారం... లోన లొటారం!ఈ హోటల్స్

కచ్చిర్ కాడి ముచ్చట్లు

హంగులు చూసి మురిసిపోతున్న జనం... ఆహారం నాణ్యత మాత్రం గాలికేనా....?

ఇక్కడ తింటే మనమే "వైకుంఠ దామాలకి " దారిని చూపుకున్నంటే....!

తెలంగాణలో పట్టణమా...! పల్లెనా...!

తేడా లేకుండా హోటళ్ల సంస్కృతి రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. హోటల్ ముందర మెరుపులు... లోపల అద్దాల మేడలు... కుర్చీలు, టేబుళ్లు చూస్తే పెద్ద ఫైవ్‌స్టార్ హోటల్ అన్నట్టుంటది.

కానీహోపైన పటారం... లోన లొటారం " అన్నట్టు అసలు వంటగదిలో పరిస్థితి ఎట్లుందో మాత్రం ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

జనం కూడా హోటల్ ఎంత అందంగా ఉందో... చూస్తున్నారే తప్ప...!మన ప్లేట్లోకి వస్తున్న తిండి ఎట్ల తయారైంది? ఏ నూనె వాడింద్రు? ఏ సరుకు వాడింద్రు? వంటగది శుభ్రంగా ఉందా? అనే విషయాలు పెద్దగా ఆలోచించట్లేదు.

హోటల్ బాగుంది... ఏసీ ఉంది... కుర్చీలు మెరిసిపోతున్నయ్... ఫొటోలు దిగడానికి బాగుంది... అంతే!

తిండి నాణ్యత సంగతేంటి? అని అడిగేవాళ్లు ఎంతమంది?

ఇంకో విచిత్రం ఏంటంటే...? పెద్దోళ్లు తినడమే కాదు, చిన్న పిల్లల్ని కూడా అదే హోటళ్లకు తీసుకెళ్లి అదే ఆహారం తినిపిస్తున్నరు. చిన్న పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్త పడాల్సిన తల్లిదండ్రులే తెలియకుండానే నాణ్యత లేని ఆహారానికి పిల్లలను అలవాటు చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నయ్.

ఇలాంటి ఆహారం తింటే పిల్లలు ఆరోగ్యంగా ఎట్ల పెరుగుతరు?

ఇది ఒక్క కుటుంబం సమస్య కాదు... రేపటి తరాల ఆరోగ్యానికి సంబంధించిన ప్రశ్న....?

హోటలా...!

లేక ఆసుపత్రులకు కస్టమర్లు తయారు చేసే కేంద్రాలా?

తినే తిండి మంచిగా లేకపోతే అనారోగ్యాలు పెరుగుతాయి. అనారోగ్యాలు పెరిగితే ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిందే. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది.

హోటళ్లలో ఆహార నాణ్యతపై నిర్లక్ష్యం కొనసాగితే... దాని పరోక్ష ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడుతుంది. అప్పుడు ప్రజలు ఆసుపత్రులు, మందులు, వైద్య ఖర్చుల వైపు పరుగులు తీయాల్సి వస్తది.

అందుకే ప్రజల్లో ఒక మాట వినిపిస్తున్నది---

"తిండి మీద నిర్లక్ష్యం... ఆసుపత్రుల మీద భారం" అని. అయితే దీనికి హోటళ్లన్నింటినీ,



ఆసుపత్రులన్నింటినీ ఒకే గాటన కట్టేయడం సరైంది కాదు. కానీ ఆహార భద్రతను నిర్లక్ష్యం చేస్తే ప్రజారోగ్యంపై పడే ప్రభావాన్ని మాత్రం తక్కువగా చూడలేం. ఫుడ్ సేఫ్టీ సిబ్బంది ఎంతమంది? తనిఖీలు ఎంతవరకు? క్కడే ప్రభుత్వ యంత్రాంగం మీద అసలు ప్రశ్న వస్తది. తెలంగాణలో పట్టణాలు, పల్లెల్లో వేల సంఖ్యలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు, ఫుడ్ పాయింట్లు నడుస్తున్నయ్. వాటన్నింటినీ నిరంతరం తనిఖీ చేయడానికి సరిపడా సిబ్బంది, వనరులు ఉన్నాయా?

తనిఖీలు జరిగినా... నమూనాలు సేకరించినా... కేసులు నమోదు చేసినా... ఆ తర్వాత ఏం జరిగింది?

ఎంతమందిపై కేసులు పెట్టింద్రు?

ఎంతమందికి జరిమానా విధించింద్రు?

ఎంతమందిపై కోర్టు చర్యలు జరిగాయి?

ఎంతమందికి శిక్ష పడింది?

ఈ లెక్కలు ప్రజలకు స్పష్టంగా అందుబాటులో ఉండాలి.

కేసు పెట్టిన వార్త ఒక్కటే బయటికి వస్తే సరిపోదు.

కేసు చివరి గతి ఏంటో కూడా ప్రజలకు తెలియాలి.

## కేసులు పెడితే సరిపోతుందా?

కల్తీ ఆహారం అమ్ముతున్నారని గుర్తించి కేసు పెట్టడం అవసరమే. కానీ కేసు నమోదు దగ్గరే వ్యవహారం ఆగిపోతే అసలు ప్రయోజనం ఏముంటది?

ఒక హోటల్‌పై చర్య తీసుకున్నారంటే---

ఆ చర్య ఏంటి?

జరిమానా ఎంత?

లైసెన్స్‌పై ఏం చర్య తీసుకున్నారు?

కోర్టులో కేసు పరిస్థితి ఏంటి?

వినియోగదారులకు నష్టం జరిగితే పరిహారం దక్కిందా?

ఇవన్నీ ప్రజలకు తెలియాలి.

చట్టం ఉందని చెప్పడం కంటే... ఆ చట్టం అమలవుతున్నదని చూపించడం ముఖ్యం.

ప్రజల ప్రాణాలతో ఆటలాడితే ఊరుకునేది ఎవరు?

హోటల్ వ్యాపారం చేయొద్దని ఎవ్వరూ చెప్పడం లేదు. వ్యాపారం చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. కానీ ప్రజలకు ఆహారం అమ్ముతున్నప్పుడు నాణ్యత, పరిశుభ్రత, భద్రత విషయంలో బాధ్యత కూడా ఉండాలి.

ప్రజలు డబ్బులు పెట్టి తిండి కొంటున్నరు.

అందుకు బదులుగా వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందాలి.

హంగులు ఆర్భాటాలు చూపించి కస్టమర్లను ఆకర్షించడం ఒక విషయం...

ఆ కస్టమర్ల ఆరోగ్యాన్ని కాపాడటం మరో విషయం.

ప్రభుత్వం చెప్పాల్సిన లెక్కలివే!

ప్రజలకు ప్రభుత్వం ఒకసారి స్పష్టమైన లెక్కలు చెప్పాలి.

గత కొన్నేళ్లలో తెలంగాణలో ఆహార భద్రతపై ఎన్ని తనిఖీలు జరిగాయి?

ఎన్ని నమూనాలు సేకరించారు?

ఎన్ని నమూనాలు నాణ్యతలో విఫలమయ్యాయి?

ఎన్ని కేసులు నమోదయ్యాయి?

ఎంత మొత్తంలో జరిమానాలు వసూలయ్యాయి?

ఎన్ని కేసులు కోర్టుల్లో ఉన్నాయి?

ఎన్ని కేసుల్లో శిక్షలు పడ్డాయి?

వినియోగదారులకు నష్టం జరిగితే పరిహారం అందిందా?

ఈ లెక్కలు బయటపెడితేనే ప్రజలకు వ్యవస్థ మీద నమ్మకం పెరుగుతుంది.

లేకపోతే కేసులు నమోదయ్యాయి అన్న వార్తలు మాత్రమే వినిపిస్తూ... ఆ కేసుల తర్వాత ఏం జరిగిందో తెలియకపోతే అనుమానాలు రావడం సహజమే.

## కచ్చిర్ కాడి జనం ముచ్చట ఒక్కటే...!

"హోటల్ అదిరిపోద్ది బాబూ!" అని చెప్పే ముందు...

"తిండి ఎట్లుంది?" అని ఒక్కసారి అడుగుదాం.

పిల్లల్ని హోటల్‌కు తీసుకెళ్లే ముందు...

"మన పిల్లలకు పెడుతున్న ఆహారం నిజంగా సురక్షితమేనా?" అని ఆలోచిద్దాం.

ప్రభుత్వం కూడా ఫుడ్ సేఫ్టీ తనిఖీలను కేవలం కేసుల సంఖ్యతో కాకుండా... చర్యల ఫలితాలతో ప్రజల ముందుంచాలి.

ఎందుకంటే...?

ప్లేట్లో పడేది తిండి మాత్రమే కాదు...

మన ఆరోగ్యం కూడా!

పైన పటారం ఎంత ఉన్నా పర్లేదు...

లోన లొటారం ఉండకూడదు!

ప్రధానంగా ఈ హోటల్స్ లో ఆహార రుచికోసం టేస్టింగ్ సాల్ట్ (చైనా ఉప్పు )వాడకం విపరీతం మొదట దీన్ని దేశంలోకి రాకుండా కట్టడి చేయాలి. అదేవిధంగా ఎక్కువ శాతం మైదా పిండి వినియోగం, రంగులు, రస యానాల వాడకం తో ప్రజలు క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నది నగ్న సత్యం.

ఆరోగ్యమే.. మహా భాగ్యం.. పాలకుల నినాదం కావాలని ప్రజలు కోరుతున్నారు..

చెప్పాల్సింది చాలా ఉంది....

చూడాల్సింది మిగిలే ఉంది...

- సకినాల సుధాకర్ పటేల్.
సీనియర్ జర్నలిస్టు.



# టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం

## రీఎంట్రీ ఇవ్వనున్న సిరాజ్

## వెస్టిండీస్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు ప్రకటన




వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. గువహతి వేదికగా బుధవారం జరగనున్న రెండో వన్డేలో పర్యాటక విండీస్‌తో ఆతిథ్య భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్‌ల విధ్వంసకర శతకాలతో తొలి మ్యాచ్‌లో గెలిచిన భారత్.. మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డేలోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది. తద్వారా ఆఖరి వన్డేలో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు తొలి వన్డేలో చేసిన తప్పిదాలను సరిచేసుకొని రెండో మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలతో వెస్టిండీస్ ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి వన్డేకు దూరంగా ఉన్న మహమ్మద్ సిరాజ్.. ఈ మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. సిరాజ్ కోసం ప్రసిధ్ కృష్ణకు విశ్రాంతి ఇవ్వవచ్చు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఆడనుండగా.. విరాట్ కోహ్లీ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. తొలి వన్డేలో ఈ నలుగురికే బ్యాటింగ్ చేసే అవకాశం రాగా.. కోహ్లీ, గిల్ శతకాలతో చెలరేగారు. 32 పరుగులతో రోహిత్ పర్వాలేదనిపించినా.. అతను భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, నమన్ ధీర్, నితీష్ కుమార్ రెడ్డి తర్వాతి స్థానాల్లో బౌలింగ్ చేయనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనున్నాడు. తొలి వన్డేలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లతో సత్తా చాటాడు. గువాహటి భారత్‌కు కలిసొచ్చిన మైదానం. ఇక్కడ ఆడిన రెండు వన్డేల్లోనూ టీమిండియా గెలిచింది. కోహ్లీ ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ సెంచరీలు చేయగా, రోహిత్ శర్మ కూడా ఓ సెంచరీ, ఓ అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ వేదికపై జరిగిన నాలుగు వన్డే ఇన్నింగ్స్‌ల్లోనూ 300కు పైగా పరుగులు నమోదయ్యాయి. దీంతో మరోసారి బ్యాటర్లదే ఆధిపత్యంగా సాగే అవకాశం కనిపిస్తోంది. బౌలింగ్ విభాగంలో మార్పులు ఉంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది. తొలి వన్డేలో మహ్మద్ సిరాజ్, ఆకిబ్ నబీ బెంచ్‌కే పరిమితమయ్యారు. ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వడంతో పాటు యశస్వి జైస్వాల్‌ను కూడా ఆడించే ఆలోచన ఉండొచ్చని తెలుస్తోంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, జియోహాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. తొలి వన్డేలో కోహ్లీ 88 బంతుల్లో అజేయంగా 139 పరుగులు చేశాడు. గిల్ 108 బంతుల్లో 110 పరుగులతో మెరిశాడు. వెస్టిండీస్ తరఫున జాన్ క్యాంప్‌బెల్ 60 బంతుల్లో 62, జస్టిన్ గ్రీవ్స్ 108 బంతుల్లో 101 పరుగులు చేశారు. ఒక దశలో విండీస్ 19 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ (4/40) అద్భుత బౌలింగ్ తో కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు.

### వెస్టిండీస్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, నమన్ ధీర్, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణ.

### వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు :

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, మహమ్మద్ సిరాజ్, అకిబ్ నబీ, యశస్వి జైస్వాల్, నమన్ ధీర్.

# ర్యాంకింగ్స్‌లో శ్రీ చరణి సరికొత్త రికార్డు



భారత యువ స్పిన్నర్ శ్రీ చరణి ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. కెరీర్‌లోనే అత్యుత్తమంగా 817 రేటింగ్ పాయింట్లకు చేరుకుంది. దీంతో 2018 నవంబర్‌లో ఆస్ట్రేలియా బౌలర్ మేగన్ షట్ సాధించిన 806 పాయింట్ల రికార్డును అధిగమించింది. మహిళల టీ20 క్రికెట్లో మరే బౌలర్ ఇప్పటివరకు ఈ స్థాయిలో రేటింగ్ అందుకోలేదు. ఇప్పటికే టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా ఉన్న చరణి.. ఇప్పుడు ఆ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో చరణి అద్భుతంగా రాణించింది. జపాన్‌పై 4/10తో కెరీర్‌లోనే అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన నమోదు చేసింది. అనంతరం శ్రీలంకతో జరిగిన స్వర్ణ పతక మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టింది. ఈ మ్యాచ్‌లో భారత్ 147 పరుగుల తేడాతో గెలిచి స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఆసియా కప్‌లోనూ చరణి కీలక పాత్ర పోషించింది. టోర్నీలో 12 వికెట్లు తీసుకుంది. శ్రీలంకతో జరిగిన ఫైనల్లో 4/20తో అదరగొట్టింది. దీంతో భారత్ 72 పరుగుల తేడాతో విజయం సాధించి ఎనిమిదోసారి ఆసియా కప్ టైటిల్ దక్కించుకుంది. టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత మరో స్టార్ దీప్తి శర్మ కూడా ముందుకు వచ్చింది. ఆసియా క్రీడల ఫైనల్లో మూడు వికెట్లు తీసుకున్న ఆమె 754 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకుంది. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ 723 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన కూడా టాప్-5లోకి తిరిగి వచ్చింది. ఆసియా క్రీడల ఫైనల్లో శ్రీలంకపై 79 పరుగులు చేయడంతో ఆమెకు ఈ స్థానం దక్కింది.

# మహిళల ట్రాప్ షూటింగ్‌లో భారత్‌కు తొలి వ్యక్తిగత స్వర్ణం!



ప్రస్తుత సీజన్‌లో భారత శిబిరంలో నెలకొన్న వ్యక్తిగత విభాగపు స్వర్ణ పతక లోటును భర్తీ చేస్తూ స్టార్ షూటర్ నీరూ దండా చరిత్ర సృష్టించారు. మహిళల ట్రాప్ షూటింగ్ వ్యక్తిగత విభాగంలో తిరుగులేని ప్రదర్శనతో అగ్రస్థానంలో నిలిచిన ఆమె, బంగారు పతకాన్ని ముద్దాడారు. ఈ విజయంతో 2026 ఆసియా క్రీడల్లో భారత్‌కు ఐదో స్వర్ణ పతకం లభించినట్లయింది. లక్ష్యాన్ని గురిచూసి కొట్టడంలో అద్భుత నైపుణ్యాన్ని కనబరిచిన నీరూ దండా ఫైనల్స్‌లో ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. అంతకుముందు జరిగిన మహిళల ట్రాప్ షూటింగ్ టీమ్ ఈవెంట్‌లోనూ నీరూ రజత పతకం సాధించిన భారత జట్టులో సభ్యురాలిగా ఉన్నారు. ఆషిమా అహ్లావత్, మనీషా కీర్‌లతో కూడిన భారత త్రయం అద్భుత సమన్వయంతో రజతాన్ని కైవసం చేసుకోగా, వ్యక్తిగత విభాగంలో నీరూ ఏకంగా స్వర్ణాన్ని సాధించి తన పతక స్థాయిని పెంచుకున్నారు. ఈ క్రీడల్లో అంతకుముందు భారత్ సాధించిన నాలుగు స్వర్ణాలు కూడా జట్టు విభాగాల్లోనే వచ్చాయి. మహిళల క్రికెట్ ఫైనల్ పోరులో హర్మన్‌ప్రీత్ సేన సాధించిన చారిత్రక విజయం దేశానికి తొలి పసిడిని అందించగా, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సురుచి సింగ్, కమల్‌జీత్ జంట రెండో బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. ఇక సంప్రదాయ క్రీడ కబడ్డీలో పురుషుల, మహిళల జట్లు రెండూ ఎదురులేని ఆధిపత్యంతో బంగారు పతకాలను భారత్ ఖాతాలో చేర్చాయి. ఇప్పటివరకు వచ్చిన పసిడి పతకాలన్నీ టీమ్ ఈవెంట్స్‌లోనే కావడం గమనార్హం. అయితే నీరూ దండా సాధించిన ఈ విజయంతో వ్యక్తిగత విభాగంలోనూ భారత్‌కు స్వర్ణ బోణీ పడింది. ఈ విజయంతో పతకాల పట్టికలో భారత స్థానం మరింత మెరుగైంది. భారత్ ఒక స్థానం ముందుకు ఎగబాకి ప్రస్తుతం 11వ స్థానానికి చేరుకుంది. భారత్ ఖాతాలో ఇప్పటివరకు 5 స్వర్ణాలు, 21 రజతాలు, 21 కాంస్య పతకాలు కలిపి మొత్తం 47 పతకాలు చేరాయి. వ్యక్తిగత విభాగంలో చారిత్రక స్వర్ణం అందించిన నీరూ దండాపై దేశవ్యాప్తంగా క్రీడా వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ రికార్డ్ బ్రేక్..

## 5 రోజుల్లో 3మెడల్స్ గెలిచిన గుల్వీర్

సియా క్రీడల్లో భారత అథ్లెట్స్ పతకాల పంట పండిస్తున్నారు. మూడు పతకాలు సాధించిన రెండవ భారతీయ అథ్లెట్‌గా గుల్వీర్ సింగ్ నిలిచారు. గతంలో ఈ చారిత్రాత్మక రికార్డు దిగ్గజ భారతీయ అథ్లెట్ పి.టి. ఉష పేరిట ఉండేది. పి.టి. ఉష 1986 సియోల్ ఆసియా క్రీడల్లో నాలుగు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకాన్ని గెలుచుకున్నారు. 1986 ఆసియా క్రీడల తర్వాత మొదటిసారిగా ఒక భారతీయ క్రీడాకారుడు పతకాల హ్యాట్రిక్ సాధించాడు. ఆసియా క్రీడలలో గుల్వీర్ ప్రయాణం ఒక సినిమా కథను తలపించేలా సాగింది. అతను కేవలం ఐదు రోజుల్లోనే నాలుగు పరుగుల పోటీలలో పాల్గొన్నాడు. 1,500 మీటర్ల నుండి 10,000 మీటర్ల వరకు జరిగిన వివిధ ఈవెంట్లలో అతను ట్రాక్‌పైకి దిగి, ప్రతిసారీ పతకం సాధించాడు. గుల్వీర్ సాధించిన చారిత్రాత్మక హ్యాట్రిక్ పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంతో మొదలైంది. అతను ఈ పందెన్ని 28:29.38 నిమిషాల్లో పూర్తి చేసి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత 1,500 మీటర్ల పరుగులో 3:36.72 సమయంతో తన వ్యక్తిగత అత్యుత్తమ రికార్డును నమోదు చేసి మరో రజత పతకాన్ని సాధించాడు. వరుసగా మూడు రేసుల వల్ల కలిగిన ఒత్తిడి, అలసట ఉన్నప్పటికీ, గుల్వీర్ ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో 13:32.75 సమయంతో మూడవ స్థానంలో నిలిచి, అతను కాంస్య పతకాన్ని సాధించాడు. జపాన్‌లో ఐదు రోజుల్లో మూడు పతకాలు సాధించడం ద్వారా గుల్వీర్ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించాడు. ఈ ఘనతతో భారత అథ్లెటిక్స్ చరిత్రలో అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆసియా క్రీడల తర్వాత ఇప్పుడు ఒలింపిక్స్‌లోనూ అటువంటి ప్రదర్శనే చేసి భారత్ కోసం పతకం సాధించాలని గుల్వీర్ ఆశిస్తున్నాడు. ఆసియా ఒలింపిక్స్‌లో గుల్వీర్ సింగ్ రికార్డు బ్రేక్ చేయడమే కాకుండా వరుసగా నాలుగు పతకాలు సాధించడం పట్ల కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. నీలాంటి వాళ్లు దేశఖ్యాతిని పెంచిన ఛాంపియన్స్ అంటూ కితాబిచ్చారు.

# కోహ్లీ కెప్టెన్సీకి నేను వీరాభిమానిని..

## ఆ వార్తలను చూసి నవ్వుకుంటాం

## మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీ ఏ మాత్రం మారలేదని, అతనితో బ్యాటింగ్ చేయడం చాలా సరదాగా ఉంటుందని చెప్పుకొచ్చాడు. తమ మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చే వార్తలను చూసి ఇద్దరం నవ్వుకుంటామని తెలిపాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ కెప్టెన్సీకి తాను వీరాభిమానిని అని చెప్పాడు. వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను విరాట్ కోహ్లీ సెంచరీతో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. తొలి వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన కోహ్లీ.. భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. తాజాగా జియో హాట్‌స్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోహ్లీ గురించి రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జట్టును గెలిపించాలనే తపన అతనిలో ఏ మాత్రం తగ్గలేదన్నాడు. 'విరాట్ కోహ్లీ భారత జట్టు కోసం ఏం చేశాడనేది అందరికీ తెలుసు. దాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. ప్రతీ రోజు మైదానంలోకి రావడం, బాగా ప్రాక్టీస్ చేయడం, పరుగులు సాధించి భారత్‌ను గెలిపించడం... కోహ్లీ దినచర్య. ఈ విషయంలో ఏది మారలేదు. తను కెప్టెన్‌గా ఉన్నప్పుడైనా.. నేను సారథిగా ఉన్నా కోహ్లీ మారలేదు. ఇక ముందు కూడా మారడు. టెస్ట్ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ భారత జట్టును నడిపించిన తీరు అద్భుతం. అతని టెస్ట్ కెప్టెన్సీకి నేను వీరాభిమానిని. ఇప్పటికీ మా ఇద్దరి మధ్య ఆటను ఎలా మెరుగుపర్చుకోవాలో అనే చర్చ జరుగుతూనే ఉంటుంది. మా ఇద్దరి మధ్య ఏదో గొడవ ఉందంటూ టీవీల్లో వచ్చే వార్తలను చూసి మేం నవ్వుకుంటాం. జనాలు 'మసాలా' వార్తలు కోరుకుంటారు. అందుకే అలాంటి కథనాలు వస్తుంటాయి. నేను 2007లో, విరాట్ 2008లో అరంగేట్రం చేశాం. దాదాపు ఒకే సమయంలో కెరీర్ మొదలుపెట్టి సుదీర్ఘ కాలంగా భారత జట్టుకు ఆడుతున్నాం. మా ఇద్దరి విధానం వేరు కావచ్చు. కానీ ప్రపంచకప్ గెలవాలి అనే లక్ష్యం మాత్రం ఒకటే. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మా మధ్య మంచి బాండింగ్ ఉంటుంది. ఎవరి బౌలింగ్‌లో అటాక్ చేయాలి? ఎప్పుడూ సింగిల్ తీయాలి? అని ప్లాన్ చేసుకుంటాం. నా కాలుకేమైనా సమస్య అనిపిస్తే.. 'భయ్యా.. కాస్త చూసి పరుగెత్తు. నా కాలు కాస్త ఇబ్బందిగా ఉంది'అని విరాట్‌తో చెబితే.. తను వెంటనే అర్థం చేసుకొని సహకరిస్తాడు. తన ఆటనే మార్చుకుంటాడు. కోహ్లీకి ప్రపంచకప్ ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత జట్టులో అత్యధికంగా 4 వన్డే ప్రపంచకప్‌లు(2011, 2015, 2019, 2023) ఆడిన అనుభవం అతనికి మాత్రమే ఉంది. 2007 ప్రపంచకప్ అయినా.. మరో టోర్నీ అయినా విజయం కోసం కోహ్లీ ఎంతలా పరితపిస్తాడో అందరికి తెలుసు. బ్యాటింగ్ సమస్యల గురించి ఇద్దరం మాట్లాడుకుంటాం. ఒకరికొకరం సలహాలు ఇచ్చుకుంటాం. కానీ ఇప్పుడు మేమిద్దరం వన్డేలు మాత్రమే ఆడుతుండటంతో ఎక్కువగా కలవలేకపోతున్నాం. పైగా అతను నాకు చాలా దూరంగా నివసిస్తున్నాడు.

గతంలో కాకుండా ఇప్పుడు ఇంట్లో కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి మాకు టైమ్ దొరుకుతుంది.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.





## సమ్మక్క- సారలమ్మలను దర్శించుకున్న ది ప్యారడైజ్ టీమ్

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘమాసంలో ఫిబ్రవరి నెలలో వచ్చే పౌర్ణమి రోజున మేడారం జాతరను నిర్వహిస్తారు... తెలంగాణలోని ఏటూరు నాగారం రిజర్వ్ ఫారెస్ట్ లో మేడారం గ్రామంలో కొలువైన సమ్మక్క సారలమ్మల దేవతలను దేశం నలుమూలల నుంచీ పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శించుకుంటారు. ఇకపోతే మామూలు రోజుల్లో కూడా అమ్మవార్లను దర్శించుకుంటూ తమ మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా ది ప్యారడైజ్ టీమ్ సమ్మక్క – సారలమ్మలను దర్శించుకోవడమే కాకుండా మొక్కులు కూడా చెల్లించారు. ఈ మేరకు ది ప్యారడైజ్ చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ వారు అధికారికంగా ఈ విషయాన్ని సెప్టెంబర్ 28న చెబుతూ.. ది ప్యారడైజ్ చిత్ర బృందం సెప్టెంబర్ 29 న మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానంలో ఆశీర్వాదం తీసుకోనున్నారు అంటూ ఒక పోస్ట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక అన్నట్టుగానే నేడు ది ప్యారడైజ్ చిత్ర బృందం మేడారంలోని పవిత్రమైన శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానాన్ని సందర్శించి, దేవతల ఆశీర్వాదం అందుకున్నారు. అమ్మవార్లను దర్శించుకున్న వారిలో హీరో నాని, సంపూర్ణేష్ బాబు, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కనిపించారు.

అనంతరం తమ మొక్కులు చెల్లిస్తూ.. అమ్మవార్లకు తమ బరువుకు సమానంగా బంగారం (బెల్లం) సమర్పించారు. నాని, శ్రీకాంత్ ఓదెల మొక్కులు చెల్లిస్తున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ది ప్యారడైజ్ సినిమా ఇటీవల సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదట ఈ సినిమాకు నెగిటివ్ టాక్ వచ్చినా.. కలెక్షన్లు మాత్రం పరవాలేదు అనిపించుకుంది. మొదటి రోజే అత్యధిక కలెక్షన్లు వసూలు చేసి నాని కెరియర్ లోనే అత్యధిక కలెక్షన్లు వసూలు చేసిన చిత్రంగా నిలిచింది.



## సింపుల్ వైట్‌లోనే సూపర్ గ్లామ్.. భాగ్యశ్రీ స్టైల్ అదిరింది!

టాలీవుడ్ యంగ్ బ్యూటీ అందాల భామ భాగ్యశ్రీ బోర్సే తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న గ్లామరస్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. పచ్చని సేజ్-గ్రీన్ రంగు తలుపుల ముందు క్యాజువల్ స్టైల్‌లో నిలబడి ఆమె ఇచ్చిన ఫోజులు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ వైట్ మినీ డ్రెస్‌లో ఎలాంటి హంగుబాట్లు లేకుండా ఎంతో నేచురల్ గ్లోతో కనిపిస్తున్న ఈ ముద్దుగుమ్మ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా ఫోటోషూట్ కోసం భాగ్యశ్రీ బోర్సే క్లాసీ అండ్ మినిమలిస్ట్ వైట్ హాల్టర్-నెక్ మినీ డ్రెస్‌ను ఎంచుకుంది. ముందు భాగంలో అసిమెట్రికల్ డ్రాప్ స్ట్రక్చర్, బాడీకాన్ సిలోవెట్‌తో ఉన్న ఈ డ్రెస్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తోంది. ఇక ఈ మోనోక్రోమ్ లుక్‌కు మ్యాచింగ్‌గా వైట్ పాయింటెడ్-టో హీల్స్, హై పోనీటెయిల్ జతచేసి ప్రసాద్ నాయక్ కెమెరాలో బంధించిన ఈ పిక్స్ అద్భుతంగా ఉన్నాయి. రుచి మునోత్ స్టైలింగ్, విశాల్ చరణ్ మేకప్ ఈ ఫోటోషూట్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లాయి. ఈ పిక్స్ చూసిన అభిమానులు "క్యూటీ", "నైస్", "మాగ్నిఫిసెంట్", "ఏంజెల్" అంటూ కామెంట్స్ బాక్స్‌ను పొగడ్తలతో నింపేస్తూ లైకులతో ముంచెత్తుతున్నారు. ఆమె చిరునవ్వు, కాన్ఫిడెంట్ లుక్ ఈ ఫోటోషూట్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.



## ఏడాది ఎదురుచూపులకు తెర.. నానితో ఛాన్స్!

నాని తాజాగా 'ది ప్యారడైజ్' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఒక వైపు పోస్ట్ రిలీజ్ ప్రమోషన్‌లో పాల్గొంటూనే మరో వైపు తన తదుపరి సినిమా 'బ్లడీ రోమియో' సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం అందుతోంది. చాలా కాలం క్రితం కలిసి వర్క్ చేయాల్సిన నాని, సుజీత్ ఫైనల్‌గా ఈ ఏడాది లో తమ కాంబో మూవీని పట్టాలెక్కించబోతున్నారు. ది ప్యారడైజ్ సినిమా కోసం కాస్త ఎక్కువ సమయం తీసుకున్న నాని తదుపరి సినిమాల విషయంలో జెట్ స్పీడ్ మెయింటెన్ చేయాలని భావిస్తున్నాడట. అందుకే సుజీత్‌కు ముందుగానే సినిమాను ఆరు నెలల లోపు పూర్తి చేయాలని చెప్పాడట. అందుకు తగ్గట్లుగా సుజీత్ ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. వచ్చే నెలలోనే షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది సమ్మర్ కి బ్లడీ రోమియోను విడుదల చేయబోతున్నారట. సుజీత్ తన ప్రతి సినిమాలోనూ హీరోను చాలా వైవిధ్యభరితంగా, స్టైలిష్ లుక్‌లో చూపించడం ఆనవాయితీగా వస్తుంది. ఇప్పుడు బ్లడీ రోమియోలోనూ దర్శకుడు సుజీత్ సరికొత్తగా నానిని ప్రజెంట్ చేస్తాడని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఇక నానికి జోడీగా ఈ సినిమాలో మీనాక్షి చౌదరిని ఎంపిక చేయడం దాదాపుగా కన్ఫర్మ్ అయిందని వార్తలు వస్తున్నాయి. ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ ను అనుకున్నారని, ఫైనల్‌గా మీనాక్షి చౌదరిని నానికి జోడీగా ఎంపిక చేయడం జరిగిందని యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. అయితే మీనాక్షి చౌదరి ఈ మధ్య కాలంలో పెద్దగా ఫామ్ లో లేదు అనేది కొందరి మాట. కానీ నాని సినిమాతో ఆమె తిరిగి ఫామ్‌లోకి వస్తుందని, తప్పకుండా మరోసారి ఆమె కెరీర్ స్పీడ్ అందుకుంటుంది అంటూ ఆమె సన్నిహితులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో సంక్రాంతికి అనగనగా ఒక రాజు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా తర్వాత ఇప్పటి వరకు ఆమె నటించిన సినిమాలు విడుదల కాలేదు. ప్రస్తుతం మీనాక్షి చేతిలో నాగ చైతన్యతో కలిసి నటిస్తున్న వృషకర్మ మాత్రమే ఉంది. గత ఏడాది కాలంగా మీనాక్షి కొత్త సినిమాలకు సైన్ చేసిందే లేదు. ఫైనల్‌గా నాని సినిమాకు మీనాక్షి సైన్ చేయబోతుందని, త్వరలో చేస్తుందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. మొత్తానికి వృషకర్మ సినిమా విడుదల కాకుండానే నానితో సినిమా ఛాన్స్ కొట్టేయడంతో మీనాక్షి చౌదరి కచ్చితంగా రాబోయే రోజుల్లో మరిన్ని పెద్ద సినిమాలు చేయబోతుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. 2024లో లెక్కకు మించి సినిమాలు చేసిన మీనాక్షి చౌదరి గత ఏడాదిలో కేవలం సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా తర్వాత ఏడాది గ్యాప్ తీసుకుని అనగనగా ఒక రాజు సినిమాతో వచ్చింది.



## కరోనాలో బిగ్ హిట్.. ఆమెను ఎందుకు పట్టించుకోవడం లేదు?

జాతిరత్నాలు వచ్చిన టైమ్ గుర్తు చేసుకుంటే ఫరియా అబ్దుల్లా కెరీర్ ఇంకో రేంజ్‌లో వెళ్లాలి అనిపిస్తుంది. కరోనా భయం పూర్తిగా తగ్గని రోజుల్లో వచ్చిన ఆ సినిమా థియేటర్లకు జనాలను మళ్లీ తీసుకొచ్చిన హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. చిట్టి పాత్రతో ఫరియా ఒక్కసారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఐదేళ్లు దాటినా ఆ హిట్ తర్వాత ఆమె కెరీర్ అదే స్పీడ్‌లో వెళ్లలేకపోవడం మాత్రం కొంచెం ఆశ్చర్యమే. ఇక్కడే ఫరియా హైట్ విషయం మళ్లీ హాట్ టాపిక్ గా మారింది. ఆమె స్వయంగా గతంలో 5 అడుగుల 10 అంగుళాల ఎత్తు తనకు మైనస్ అని కొందరు చెప్పారని, గెస్ట్ రోల్స్‌కే సరిపోతావని కామెంట్స్ కూడా వచ్చాయని చెప్పారు. ఫరియాకు ఇప్పటివరకు మిస్ అవుతున్నది అదే బ్రిడ్జ్. జాతిరత్నాలు తర్వాత ఆమె సినిమాలు చేస్తూనే ఉన్నారు. మత్తు వదలరా 2లో గుర్తుండే పాత్ర వచ్చింది, డాన్స్, ర్యాప్, సోషల్ మీడియాతో కూడా కనిపిస్తూనే ఉన్నారు. కానీ హీరోయిన్‌గా మరో పెద్ద కమర్షియల్ హిట్ మాత్రం పడలేదు. దాంతో ఒకవైపు హైట్ కారణంగా కొన్ని కాంబినేషన్లు కష్టమవుతుంటే, మరోవైపు టాప్ లీగ్‌కు తీసుకెళ్లే హిట్ లేకపోవడం కూడా కెరీర్‌ను మధ్యలోనే ఆపేస్తోంది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA